తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
06 జూన్ 2026
పేజీలు : 08



Follow :




## నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ ఉత్తరాఖండ్ రాష్ట్ర పర్యటన విజయవంతం

- ఋషికేష్ వేదికగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సమావేశం
- కరీంనగర్ ప్రగతి, విజన్‌ను ప్రస్తావించిన మేయర్ కోలగాని
- సమావేశంలో వివిధ అంశాలపై తీర్మానాలు
- కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ కట్టర్‌కు వినతి

# ప్రథమ పౌరుల ప్రగతి గళం

**ఉత్తరాఖండ్ రాష్ట్రం ఋషి కేష్ వేదికగా జూన్ 3, 4 తేదీల్లో రెండు రోజులపాటు జరిగిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117వ సమావేశాలు గురువారం సాయంత్రం ముగింపు సమావేశంతో విజయవంతంగా పూర్తయ్యాయి. అఖిల భారతీయ మేయర్ల పరిషత్ జాతీయ అధ్యక్షురాలు రేణు బాలా గుప్తా (మేయర్, కర్నాల్) అధ్యక్షతన ఋషికేష్‌లో జరిగిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సమావేశానికి హాజరైన నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ కరీంనగర్ పట్టణ ప్రగతి, విజన్‌పై గళం వినిపించారు.**

**కరీంనగర్ బ్యూరో, జూన్ 05 (జనంసాక్షి) :** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సమావేశాలు విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో ఆసమావేశ వివరాలు తెలియజేస్తూ మేయర్ కోలగని శ్రీనివాస్ శుక్రవారం రోజున మీడియాకు ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా సమావేశంలో స్థానిక సంస్థలను మరింత ప్రభావవంతంగా, ఉత్తమంగా, శక్తివంతంగా చేయడానికి వివిధ అంశాలపై సమావేశంలో చర్చలు జరిగాయని పేర్కొన్నారు. అఖిల భారతీయ మేయర్ల పరిషత్ దేశంలోని అన్ని నగరాల మేయర్లతో కూడిన ఒక జాతీయ సంస్థగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఆ దిశలోనే ప్రధానంగా ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తరహాలో ఇండియన్ మునిసిపల్ సర్వీస్ (ఐఎంఎస్) కేడర్‌ను ఏర్పాటు చేయాలనీ, ప్రస్తుతం రాష్ట్రాల వారీగా ఉన్న విధానానికి బదులుగా దేశవ్యాప్తంగా ఏకరీతి విధానం అమలు చేయడం ద్వారా స్థానిక సంస్థల అభివృద్ధి పనులు వేగంగా సాగుతాయన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పట్టణాభివృద్ధి మంత్రులు, మేయర్ల సమావేశాన్ని నిర్వహించి, 74వ రాజ్యాంగ సవరణ అమలుకు అవసరమైన మార్పులపై ఏకాభిప్రాయం సాధించాలనీ, కేంద్ర పథకాల ప్రయోజనాల కోసం ఈ సవరణల అమలును తప్పనిసరి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పట్టణ స్థానిక సంస్థల కోసం రూపొందించే అభివృద్ధి పథకాల రూపకల్పన, అమలులో అఖిల భారతీయ మేయర్ల పరిషత్ ద్వారా మేయర్లకు తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు.

కొన్ని రాష్ట్రాల్లో మేయర్ పదవీకాలం 1 సంవత్సరం, మరికొన్ని రాష్ట్రాల్లో 2.5 సంవత్సరాలు మాత్రమే ఉందని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో మేయర్ పదవీకాలాన్ని 5 సంవత్సరాలకు పెంచాలనీ కోరారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నమూనా ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ,74వ రాజ్యాంగ సవరణను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఈ మేరకు తగిన ఆదేశాలు జారీ చేయాలన్నారు. పట్టణ స్థానిక సంస్థలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం నిర్వహించే వివిధ శిక్షణ కార్యక్రమాలను అఖిల భారతీయ మేయర్ల పరిషత్ ద్వారా నిర్వహించాలన్నారు. సమావేశంలో ప్రస్తావించిన అంశాలను, డిమాండ్లను పరిశీలించాలని , అలాగే అన్ని విషయాలపై విస్తృతంగా చర్చించేందుకు ఒక ప్రతినిధి బృందానికి సమావేశ సమయం కేటాయించాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖమంత్రి మనోహర్ లాల్ కట్టర్ కు సమావేశం ద్వారా విజ్ఞప్తి చేసి, సమావేశ తీర్మాన లేఖను మంత్రికి పంపించడం జరిగిందని కోలగని శ్రీనివాస్ తెలిపారు. తన ఋషికేష్ పర్యటన విజయవంతంగా కొనసాగిందని, ప్రప్రదమంగా ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సమావేశాల్లో పాల్గొనే అవకాశం దక్కడం, కరీంనగర్ నగర అభివృద్ధిపై, విజన్ గురించి, స్మార్ట్ సిటీ, అర్బన్ డెవలప్మెంట్ గురించి మాట్లాడే అవకాశం రావడం పట్ల కోలగాని శ్రీనివాస్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కరీంనగర్ నగరపాలక సంస్థను బిజెపి కైవసం చేసుకోవడం పట్ల అభినందనలు తెలియజేసి, ప్రశంసించడం, రాష్ట్రమంత్రి మదన్ కౌశిక్ జి తనను సన్మానించి , జ్ఞాపకను బహూకరించడం, ఉత్తరాఖండ్ రాష్ట్ర మంత్రులను , దేశంలోని ఆయా మేయర్లను ఈ సమావేశం ద్వారా కలుసుకోవడం మర్చిపోలేని అనుభూతిని అందించాయని కొలగాని శ్రీనివాస్ అన్నారు.

## కార్మికులు మద్యపానానికి దూరంగా ఉండాలి

### ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నంచందర్



**సిరిసిల్ల టౌన్, జూన్ 5 (జనంసాక్షి) :** మద్యపానం తాత్కాలిక ఆనందం మాత్రమే నని, కుటుంబ సామాజిక, ఆర్థిక జీవితా లపైన ప్రభావం చూపుతుందని ప్రముఖ సైకాలజిస్ట్ కే.పున్నం చందర్ నేత కార్మికులకు వివరించారు. సిరిసిల్లలోని గణేష్ నగర్‌లో నేత కార్మికులకు మద్యపాన వేషణ నిర్మూలనపై ఆయన కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మద్యపాన వ్యసనం కారణంగా ఆరోగ్య సమస్యలు, కాలేయ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, నరాల బలహీనతలు, మానసిక ఆందోళనలు, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా కార్మికులు మద్యపానానికి దూరంగా ఉండటం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు కుటుంబ సంక్షేమానికి కూడా తోడ్పడగలరని చెప్పారు.మద్యపాన వ్యసనం ఒక సైకోసోమాటిక్ డిసార్డర్ అని తెలుపుతూ, దీనికి సరైన చికిత్స, కౌన్సెలింగ్, కుటుంబ సభ్యుల సహకారంతో పూర్తిగా విముక్తి పొందవచ్చని వివరించారు. మద్యపానం మానేందుకు ప్రభుత్వ సాధారణ వైద్యశాలలోని మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ ద్వారా ఉచితంగా కౌన్సెలింగ్ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మద్యపానం మాన లేము, చికిత్స వల్ల ప్రయోజనం ఉండదు వంటి అపోహలను విడిచిపెట్టి, వ్యసనం నుండి బయటపడేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మద్యపాన వ్యసన విముక్తి పొందాలని అనుకునేవారు మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ సిబ్బంది బూర కొండ ఉమ, రాపెల్లి లత, తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## సెన్సస్‌పై సీరియస్‌గా ఉండండి

### కచ్చితమైన సేకరణ, నాణ్యతతో జరగాలి
### వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 05 (జనంసాక్షి)** సెన్సస్ 2027, ప్రత్యేక సమగ్ర సవరణ భూభారతి కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం ఆర్‌డీఓలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెన్సస్--2027 కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందించాలని సూచించారు. సేకరించే సమాచారం ఖచ్చితంగా, నాణ్యతతో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 9లోగా యుద్ధప్రాతికపాదినా పూర్తి చేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఓటరు జాబితాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని పేర్కొన్నారు. భూభారతి కార్యక్రమం కింద భూ రికార్డుల నిర్వహణ, దరఖాస్తుల పరిష్కారం, రెవెన్యూ సేవల అందజేతలో జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన గడువుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు, ఆర్‌డీఓలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి: సీఐటీయూ




**గోదావరిఖని, జనంసాక్షి:** కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. గోదావరిఖనిలో జరిగిన సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఆర్జీ-1, ఆర్జీ-2 బ్రాంచీల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రామగుండం రీజియన్‌లోని కాంట్రాక్ట్ కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం అమలు చేయాలని, బెల్ట్ క్లీనింగ్, షేల్ పికింగ్, సివిల్ విభాగాల కార్మికులకు స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని, కన్వేయన్స్ వెహికల్ డ్రైవర్లకు అడాప్ట్ పేమెంట్ చెల్లించాలని కోరారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారిని నియమించాలని, గుర్తింపు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఆర్జీ-1, ఆర్జీ-2 ప్రాంతాల్లో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టి, త్వరలో భారీ ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## 29వ ద్వై వార్షిక మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ 29వ ద్వైవార్షిక మహాసభలు తేది 07.06.2026న భూపాలపల్లిలో జరుగు మహాసభలను విజయవంతం చేయాలని కోరినారు. సింగరేణి పరిశ్రమ పరిరక్షణ,కార్మిక హక్కుల సంరక్షణ కొరకు అహర్నిశలు కృషి చేయాలని, సింగరేణి కార్మికులకు కోల్ ఇండియా మాదిరిగా అలవెన్సులుపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు చెల్లించాలని డిమాండ్ చేసినారు. సింగరేణి పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల సాధన కోసం పలు తీర్మానాలు చేయనున్నామని తెలిపినారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం నివారణకు నిర్మూలనకు కార్యాచరణ మహాసభలలో చేస్తామని తెలిపారు, సింగరేణి సంస్థలో నూతన బొగ్గు గనుల ప్రారంభ దిశకు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపినారు. సింగరేణి సంస్థలో గతంలో నడిచిన కార్పొరేట్ మెడికల్ బోర్డును యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేసినారు.వివిధ కారణాలతో విధుల నుండి తొలగించిన కార్మికులను ఒక అవకాశం కల్పించి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు.కోలిండియా మాదిరిగా సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులకు ఐ పవర్ కమిటీ వేతనాలు సింగరేణిలో అమలు చేయాలని డిమాండ్ చేసినారు. కోల్ ఇండియా మాదిరిగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేసినారు. ఈ సమావేశంలో యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి, కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు, ఆకుల హరిణ్ సెంట్రల్ ట్రెజరర్, గంగిశెట్టి నరసింహులు ఏరియా ట్రెజరర్, మేడ అజయ్ కుమార్ ఆఫీస్ సెక్రటరీ, సంగాని సాంబయ్య, ఎల్లావుల కోటయ్య తుమ్మ గట్టయ్య, చెన్న సతీష్, పుప్పాల నాగేంద్రప్రసాద్, వేల్పుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రిక్షా కాలనీని అభివృద్ధి చేస్తాం: మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి:** రిక్షా కాలనీని అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేస్తామని రామగుండం మేయర్ మహంకాళి స్వామి అన్నారు. శుక్రవారం 22వ డివిజన్ చైతన్యపురి కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారంతో పట్టాలు, ఇంటి నంబర్లు, విద్యుత్ కనెక్షన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మురుగునీటి సమస్య పరిష్కారానికి కచ్చా నాలా తవ్వించి, కాలువల్లో పూడిక తొలగించారు. అలాగే జేసీబీలతో పిచ్చి మొక్కలు తొలగించి కాలనీని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు కేతి బచావో అభియాన్‌పై అవగాహన



**ముత్తారం జూన్ 06(జనంసాక్షి)** ముత్తారం మండలంలోని హరిపురం గ్రామంలో కేతి బచావ్ అభియాన్ వ్యవసాయం పైన కె.వి.కె రామగిరి శాస్త్రవేత్త వినోద్ కుమార్ గ్రామ రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగు చేసే నెలలలో ఎరువులు పురుగు మందుల వాడకం వలన కలిగే నష్టాలను వివరిస్తూ నేల యొక్క ఆరోగ్యాన్ని కాపాడడానికి ఎటువంటి చర్యలు చేయాలో వివరించారు.అదేవిధంగా రాబోయే వాన కాలంలో తుఫాను కారణంగా ఏర్పడే వాతావరణ మార్పులకు అనుగుణంగా ఆరుతడి పంటలను వేయాలని రైతులకు తెలిపారు.నీటి వసతి ఉన్న రైతులు వరిలో స్వల్ప కాలిక రకాలను మాత్రమే ఎన్నుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెంగని సమత మండల వ్యవసాయ అధికారి అనూష,ఏఈఓ శశిధర్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ ఘనంగా నిర్వహణ



**కరీంనగర్ టౌన్, జూన్ 05 ( జనం సాక్షి)** కరీంనగర్ నియోజకవర్గంలోని 24వ డివిజన్‌లో తెలంగాణ రక్షణ సేన జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. డివిజన్ నాయకుడు రంగరవేణి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గుండు హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ జిల్లా బాధ్యులు గుంజపడుగు హరిప్రసాద్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన చేపట్టిన పంచజన్య కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కవిత నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చాయని, వైద్య ఖర్చులు సామాన్య ప్రజలకు భారంగా మారాయని విమర్శించారు. ఈ పరిస్థితులను మార్చేందుకు ఉచిత విద్య, ఉచిత వైద్య సేవలను అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వాగ్దానాన్ని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రక్షణ సేన ప్రభుత్వం ఏర్పడితే సామాజిక న్యాయం, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, జనాభా ప్రాతిపదికన నిధుల కేటాయింపు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అంకం శివరాణి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, ఆదివాసీ విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడు శ్రీనివాస్, నియోజకవర్గ అబ్జర్వర్ మల్లారెడ్డి, శాతవాహన యూనివర్సిటీ జేఏసీ అధ్యక్షుడు చెన్నమల చైతన్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గన్నేరువరంలో బిజెపి ఎస్ఐఆర్ సమావేశం..పార్టీ బలోపేతమే లక్ష్యం



**గన్నేరువరం, జూన్ 05 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గన్నేరువరం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో (ఎస్ఐఆర్) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, ప్రధాన వక్తగా పాల్గొని భూత్ లెవెల్ ఏజెంట్ల విధుల గురించి క్లుప్తంగా ప్రసంగించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ దాని ప్రాముఖ్యత, గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, బిజెపి రాష్ట్ర మాజీ కౌన్సిలింగ్ మెంబర్ విలాసాగరం రామచంద్రం, గన్నేరువరం 8వ వార్డు సభ్యులు మచ్చ సాయి కృష్ణ, మండల బిజెపి ఉపాధ్యక్షులు గాలిపెల్లి శంకర్,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు పుల్లెల రాము, గుమ్మడి సురేందర్ రెడ్డి, మండల కార్యదర్శులు సిహెచ్ చంద్రయ్య, బూట్ల సంపత్, మండల కార్యవర్గ సభ్యులు గూడూరి జగన్, కర్ర అనుషా రెడ్డి, నాయకులు మచ్చ బాలరాజు,పుల్లెల జగన్ మోహన్, గాద నరసింహస్వామి,కొంకట్ రవి, రంగనవేని కుమార్,చుక్కల లక్ష్మయ్య,గీకురు ఆంజనేయులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**రాయికల్ జనం సాక్షి :** రాయికల్ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిమ ఫౌండేషన్, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న యువతీ, యువకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మూడవ వార్డు కౌన్సిలర్ రాకేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ఒక ఉద్యమంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు పచ్చదనంతో కూడిన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీధర్ రెడ్డి,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్లు రఘుపతి,శ్యామల,జిఎంఆర్ సిబ్బంది ప్రమోద్, నాగేందర్,చిరంజీవి,కృష్ణవేణి,వనిత, శిక్షణార్థులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మల్లాపూర్, జూన్05 (జనంసాక్షి)** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాతారం గ్రామంలో శుక్రవారం రోజున 2005-2006 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించరు. 20 సంవత్సరాల గా దూరమైన బాల్య స్నేహితులను, సహచరులను మళ్లీ ఒకే వేదికపైకి తీసుకురావడం.మాకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించి వారి ఆశీస్సులు తీసుకొని తరగతి గది అల్లరులు, ఆటపాటలు, ఒక్కదగ్గర చేరి వారియొక్క పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎడ్ల నవీన్ మాట్లాడుతూ పాఠశాల రోజుల్లో కలిసి చదువుకున్న మిత్రులందరూ చాలా ఏళ్ల తర్వాత ఒకచోట చేరి, నాటి మధుర స్మృతులను నెమరువేసుకునే ఒక అద్భుతమైన వేడుక. ఇటువంటి సమ్మేళనాలు స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా, చదువుకున్న విద్యాసంస్థల అభివృద్ధికి కూడా తోడ్పడతాయి అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువలతో సన్మానించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రాజాన్న, రాములు, నాగభూషణం, దేవయ్య, శ్రీనివాస్, భాస్కర్, వేంకటేష్





మరియు ఎర్ర రాకేష్ ఎడ్ల నవీన్ ఉడుగుల స్వామి రమేష్ రఘు లక్ష్మి కవిత వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్మీలో ఎంపికైన రవితేజకు ముదిరాజ్ కుల బంధువులు సన్మానం

**గన్నేరువరం, జూన్ 05 (జనంసాక్షి):** గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి (చొక్కాలపల్లి ) చెందిన చోక్కల రవితేజ ముదిరాజ్ బిడ్డ ఆర్మీకి ఎంపిక అయినందున ఈరోజు ముదిరాజ్ కుల బంధువులు సమక్షంలో రవితేజ కి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద కుటుంబానికి నుండి వచ్చినటువంటి రవితేజ అనేక కష్టాలు నష్టాలు ఎదుర్కొని పట్టుదలతో ఆర్మీకి ఎంపీక ముదిరాజ్ కులానికి గర్వకారణం అన్నారు. దేశం కోసం యుద్ధచేయడానికి ఎంపిక అయిన రవితేజ మా గ్రామం కావడం మాకు గర్వకారణం భవిష్యత్తులో ఉన్నత గా ఎదుగాలని అన్నారు. రవితేజ ను ఆదర్శంగా తీసుకోవాలని ముదిరాజ్ కుటుంబాలకు ఆదర్శమని అన్నారు, ఈ



కార్యక్రమంలో ముదిరాజ్ కుల బంధువులు చొక్కాల కొండయ్య, మెంబెర్స్ చొక్కాల తిరుపతి, చొక్కాల శ్రీనివాస్, సంఘం సభ్యులు బల్ల సంతు, చొక్కల హరీష్, చొక్కాల కొమురయ్య, చొక్కాల లక్ష్మణ్, చొక్కాల యాదగిరి,బల్ల రాజు, గూడెల్లి మల్లేశం, గూడెల్లి రాములు, చొక్కాల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ రీఛార్జ్‌లపై మళ్లీ భారం..? త్వరలో టారిఫ్‌ల పెంపుకు సంకేతాలు

**ముస్తాబాద్ జూన్ 5 (జనం సాక్షి)** దేశంలోని కోట్లాది మొబైల్ వినియోగదారులకు మరోసారి షాక్ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పెరిగిన రీఛార్జ్ ధరలతో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులకు, మరోసారి టెలికాం టారిఫ్‌లు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. వచ్చే 3 నుంచి 6 నెలల్లో మొబైల్ రీఛార్జ్ టారిఫ్‌లు సుమారు 10 శాతం మేర పెరిగే అవకాశం ఉందని యాక్సిస్ క్యాపిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గౌరవ్ మల్హోత్రా అభిప్రాయపడ్డారు.సీఎన్‌బీసీ-టీవీ18కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, గతంలో జరిగినట్లుగా 15 నుంచి 20 శాతం భారీ పెంపులు ఈసారి అవసరం లేదని, కానీ టెలికాం సంస్థల ఆదాయాన్ని పెంచేందుకు పరిమిత స్థాయిలో ధరల సవరణ జరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ప్రధాన టెలికాం కంపెనీలు అయిన రిలయన్స్, జీవో, ఎయిర్టెల్ , ఐడియా, తమ సేవల నాణ్యత, 5 జీ విస్తరణ, నెట్‌వర్క్ నిర్వహణ ఖర్చులను దృష్టిలో ఉంచుకుని టారిఫ్‌లను పునఃసమీక్షిస్తున్నట్లు మార్కెట్ వర్గాలు




చెబుతున్నాయి.గత ఏడాది కూడా టెలికాం సంస్థలు రీఛార్జ్ ప్లాన్‌ల ధరలను పెంచడంతో సాధారణ వినియోగదారులపై అదనపు భారం పడింది. ముఖ్యంగా రోజువారీ డేటా వాడే విద్యార్థులు, ఉద్యోగులు, చిన్న వ్యాపారులు ఎక్కువగా ప్రభావితమయ్యారు. ఇప్పుడు మరోసారి ధరల పెంపు జరిగితే నెలవారీ మొబైల్ ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉందని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే, ఈ పెంపు అన్ని ప్లాన్‌లపై సమానంగా ఉండకపోవచ్చని, ముఖ్యంగా అధిక డేటా వినియోగ ప్లాన్‌లు, అన్‌లిమిటెడ్ కాలింగ్ ప్యాకేజీలపై ఎక్కువ ప్రభావం ఉండే అవకాశముందని నిపుణులు భావిస్తున్నారు. 5+ సేవల విస్తరణ నేపథ్యంలో కంపెనీలు పెట్టుబడులను తిరిగి పొందేందుకు టారిఫ్ సవరణలు చేయవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు.ఇప్పటివరకు టెలికాం కంపెనీల నుంచి అధికారిక ప్రకటన రాకపోయినా, రాబోయే నెలల్లో మొబైల్ రీఛార్జ్ ఖర్చులు పెరిగే అవకాశాన్ని వినియోగదారులు ముందుగానే అంచనా వేసుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది.

# ఇటిక్యాల గంగాదేవి పార్క్‌లో మొక్కల నాటిన ఫారెస్ట్ అధికారులు

**రాయికల్ జనం సాక్షి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గంగాదేవి పార్క్‌లో శుక్రవారం రోజున రాయికల్ అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కల నాటడం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, గ్రామస్థులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో భూమేశ్వర్ మాట్లాడుతూ.. చెట్ల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, కార్యదర్శి



రాజేష్, కనపర్తి శ్రీనివాస్, పకృతి ప్రేమికుడు సుంకిశాల సత్తయ్య గౌడ్ అటవీశాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థులు





**ముత్తారం జూన్ 05(జనంసాక్షి)** నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ 2026 సంవత్సరానికి పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ధర్యాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన వేల్పుల శ్రీనిధి,చిప్ప విజ్ఞసాయి అనే ఇద్దరు విద్యార్థులు ఎంపికైయ్యారు. ఎనిమిదవ తరగతికి చెందిన ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ జాతీయ స్థాయి పరీక్షలో ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం పట్ల పలువురు పాఠశాలల హెచ్ ఎమ్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం సంతోష్ కుమార్ మాట్లాడుతూ. ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విద్యార్థులు జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో ఎంపికయ్యారని హెచ్ ఎమ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఏడాదికి రూ. 12 వేలు కేంద్రప్రభుత్వం నేరుగా విద్యార్థుల అక్కౌంట్లలో జమచేస్తుందని హెచ్ ఎమ్ తెలిపారు.పాఠశాల విద్యార్థులు జాతీయ పోటీ పరీక్షల్లో ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు,నాయకులు అభినందనలు తెలిపారు.

# ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న తోట ధర్మేందర్



ముస్తాబాద్ జూన్ 5 (జనం సాక్షి) ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో పురాతన కాలం నుండి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ఏర్పడ్డది. అప్పటినుండి పోతుగల్ గ్రామస్తులు పూజలు చేసుకుంటూ ఇప్పటివరకు కొనసాగుతూనే ఉన్నాయి ఇప్పుడు కూడా కొంతమంది దాతల సహకారంతో దేవాలయం ఎంతో అభివృద్ధి చెందింది. అప్పుడు ఉన్నటువంటి కొంతమంది ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో సీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన అభరణాలు నగదు, భూముల వివరాలను ప్రజలందరికీ స్పష్టంగా పాదరసంగా తెలియజేయాలని తోట ధర్మేందర్ అమర నిరాహార దీక్ష చేపట్టారు. మాట్లాడుతూ ఇప్పటికైనా అభరణాల దేవతలమూర్తుల అభరణాల రికార్డులను గ్రామస్తుల కు అందచేయాలి. దేవుని సంబంధించిన భూముల రికార్డులను కూడా అందించాలి. అప్పుడే నేను అమర నిరాహార దీక్షను విరమించుకుంటానని అన్నారు.

# బదనకల్ గ్రామ పాల డైరీ
# చైర్మన్ మారెడ్డి వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు



**ముస్తాబాద్ జూన్ 5 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో కరీంనగర్ పాల డైరీ కేంద్రం చైర్మన్గా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మారేడి వెంక రెడ్డి ని ఆయనతోపాటు పదిమంది డైరెక్టర్ ను గ్రామ పాల ఉత్పత్తి సంఘం సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, కస్తూరి శ్రీనివాస్ రెడ్డి, దేవి రెడ్డి, డైరెక్టర్లు పాల ఉత్పత్తి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరు మొక్కలు నాటాలి

**ముత్తారం జూన్ 05(జనంసాక్షి)** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని అడవిశ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ బొంతల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామ



శివరులోని అటవీ ప్రాంత సమీపంలో పర్యావరణ దినోత్సవాన్ని పరస్కరించుకోని అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణలో ఎంత గానో దోహదపడే మొక్కలను నాటడం ప్రతీఒక్కరి బాధ్యత అని,చెట్లు లేకపోతే మానవజాతి మనుగడకే ముప్పు వాటిల్లుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలోపంచాయితీ కార్యదర్శి మల్లీశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ పావని తోపాటు సిబ్బంది ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# "అమ్మ పేరు"తో మొక్కను నాటండి

## జీజీహెచ్ లో మొక్కలు నాటిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 05: జనం సాక్షి** ఇందూరు: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో మొక్కలు నాటాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. ప్రధానిగా మోదీ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటడం అంటే రాబోయే తరాలకు ఇచ్చే గొప్ప ఆస్తి అని చెప్పారు. మొక్కలు నాటడం వల్ల ఆక్సిజన్ పుష్టిగా లభిస్తుంది అన్నారు.పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందని గుర్తు చేశారు. మిషన్ లైఫ్ పేరుతో ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, నీటి సంరక్షణ పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పాఠశాలలు కళాశాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో మొక్కలు నాటడం విరివిగా కొనసాగుతుందన్నారు. ప్రధాని మోదీ ఇటీవల ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని పిలుపునివ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికే అనేకమంది మోదీ పిలుపును పాటిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగమోహన్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్ లు నాగోల్ల లక్ష్మీనారాయణ, బంటు ప్రీతి ప్రవీణ్, జ్యోతి మురళి, డాక్టర్ హరీష్ స్వామి, డాక్టర్ రాఘవేంద్ర చిద్రావార్, నాయకులు మాయావార్ కృష్ణ, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా లింగంపల్లి

## గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

## సర్పంచ్ లావణ్య రమేష్



**సదాశివనగర్ జూన్ 5 (జనంసాక్షి)**సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత ఫ్రీ విలేజ్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సర్పంచ్ టేక్రియాల లావణ్య రమేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో స్టీల్ బ్యాంక్ ఏర్పాటు, జ్యూట్ బ్యాగుల పంపిణీ, ఎకో బిగ్స్ తయారు చేయుటకై అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతోందని అన్నారు. గ్రామ ప్రజలు ఒక్కసారే ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా మానుకుని, బట్ట సంచులు మరియు పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని సూచించారు.గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి కుటుంబం బాధ్యతగా వ్యవహరించాలని, ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను వేయకుండా చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో వేయాలని కోరారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచేందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎడ్ల గంగారాం, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమ్మర్పల్లి ఎస్సైగా సిహెచ్.సతీష్



**కమ్మర్పల్లి జూన్ 05(జనం సాక్షి)** నిజామాబాద్ కమిషన్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య ఆదేశాల మేరకు కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ కు సబ్ ఇన్స్పెక్టర్గా సిహెచ్.సతీష్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు.సుమారు రెండు సంవత్సరాలుగా ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన జి.అనిల్ రెడ్డి సాధారణ బదిలీలో భాగంగా మాక్లూర్ పోలీస్ స్టేషన్కు వెళ్లారు. కమ్మర్పల్లి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.సతీష్ ను కమ్మర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా బోనగిరి భాస్కర్ మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు.అలాగే మండల ప్రజలకు సుమారు రెండు సంవత్సరాలుగా ఎస్సైగా సేవలందించిన జి.అనిల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సన్న పోరాట స్ఫూర్తితో రైతాంగ ఉద్యమాల్ని నిర్మిద్దాం

## నర్సన్న సంతాప సభలో వక్తల పిలుపు



**నిజామాబాద్ అర్బన్ జూన్ 05: జనం సాక్షి** అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మాజీ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ నాయకుడు నర్సయ్య ప్రథమ వర్ధంతి సభను స్థానిక కోటగల్లి ఎన్నార్ భవన్ లో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందిలిముందుగా నర్సన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందిలి.లిఈ సభకు ముఖ్య వక్తగా హాజరైన ఏఐకేఎంఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కామ్రేడ్ ఆకుల పాపన్న మాట్లాడుతూ రైతాంగ పోరాటంలో కామ్రేడ్ నరసన్న ముందువరుసలో ఉన్నారని వారు అన్నారులి. లినిజాంసాగర్ ఆయకట్టు రక్షణ పోరాటంలో ఆయకట్టు చివరిదాకా నీరు అందించాలని జరిపిన ఉద్యమంలో నరసన్న ముందు వరుసలో ఉండి పోరాడినాడు. చెరుకు రైతు పోరాటంలో కూడా నరసన్న పాత్ర ఎనలేనిదని ఆయన అన్నారు. మొదట పటేల్ , పట్వారి దోపిడీలకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రాంతాలలో కళారూపాలతో ప్రజలను చైతన్యం చేసిన నరసన్న సేవలు మరువలేనివని ఆకుల పాపన్న అన్నారులి.లికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ప్రజా వ్యతిరేక విధానాలు చేపడుతున్నారని, వ్యవసాయం సంక్షోభంలోకి నెట్టబడుతుందని రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని వారు అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తీసుకోవస్తున్న నల్ల చట్టాల మూలంగా భూముల నుండి రైతులను కూలీలను బేధాకలు అవుతున్నారని, భూములన్నింటినీ కార్పొరేట్ కంపెనీలకు ఆయన ఆశ్రిత పెట్టుబడుదారులైన ఆదాని, అంబానీ,లకు కట్టబెడుతున్నారని వారు అన్నారు.లిలివ్యవసాయంలో రోజు రోజుకు పెట్టుబడి ఖర్చులు పెరుగుతున్న రైతు పంటలకు ఆ వెలుగులో ధరలు రావడంలేదని మోదీ ప్రభుత్వం ఎమ్ఎస్పి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంటులో తీసుకురావాలని రైతు ఉద్యమం డిమాండ్ చేస్తున్నదని వారు అన్నారు.లిలిఇటీవల తీసుకువచ్చిన విద్యుత్ చట్టం, విత్తన చట్టం, జి రామ్ జి చట్టం, రైతు , రైతు కూలీలకు నష్టదాయకమని ఉపాధి హామీ లో తీసుకువచ్చిన జీ రాంజీ చట్టాన్ని వెంటనే రద్దుపరిచి 2005 చట్టాన్ని కొనసాగించాలని వారు అన్నారులి.వ్యవసాయాన్ని కాపాడుకుందాం రైతులను రక్షించుకుందాం దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలు వస్తున్నాయని అలాంటి ఉద్యమాలను రాబోయే రోజుల్లో మరింత తీవ్రతరం చేయాలని ఢిల్లీ రైతాంగ పోరాట ఉద్యమ స్ఫూర్తితో ప్రజా రైతు ఉద్యమాలు నిర్మించాలని అలాంటి ఉద్యమాలు నిర్మించినప్పుడే నరసన్నకు నిజమైన నివాళులు అర్పించిన వారిని అవుతామని ఆకుల పాపన్న అన్నారు.ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ వేల్పూర్ భూమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయిరెడ్డి, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. దాసు , శివ, సల్ల సత్యనారాయణ,లు మాట్లాడినారు.లిఈ కార్య క్రమంలో కే. గోపాల్, శ్రీనివాసరెడ్డి, గంగారాం, సాయిలు, డివిజన్ కార్యదర్శి పరుచూరి శ్రీధర్, నగర కార్యదర్శి నీలం సాయి బాబా, గొంట్యాల రమేష్, నాగన్న, సుధాకర్, మోహన్, జేపీ గంగాధర్, భారతి,తదితరులు పాల్గొన్నారులి.

# ఎన్నేళ్లు గడిచినా చెదరని స్నేహం.. 29 ఏళ్ల తర్వాత మిత్రుల ఆత్మీయ కలయిక



**సిరికొండ, జూన్ 5 (జనం సాక్షి):**సిరికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం సిరికొండలోని ఎం.ఎస్. ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయంగా సమావేశమయ్యారు. దాదాపు 29 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు ఒకే వేదికపై కలుసుకోవడంతో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.కాలగమనంలో ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతలతో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన స్నేహితులు ఎన్నో ఏళ్ల తర్వాత మళ్లీ కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల రోజులలో జరిగిన సరదా సంఘటనలు, తరగతి గదిలోని అనుభవాలు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను పంచుకుంటూ ఆనందంలో మునిగిపోయారు.ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి జీవితంలో ముందుకు నడిపించిన గురువులను పూర్వ విద్యార్థులు స్మరించుకున్నారు. గురువుల బోధనలు, క్రమశిక్షణ, విలువలు తమ జీవితాలకు పునాది అయ్యాయని గుర్తుచేసుకున్నారు. అలాగే తమ విద్యాభ్యాసానికి తోడ్పడిన పాఠశాల వాతావరణాన్ని, అప్పటి అనుభవాలను చర్చించుకున్నారు.ఎన్నేళ్లు గడిచినా బాల్య స్నేహం విలువ ఏమాత్రం తగ్గదని, కాలం దూరం చేసినా మనసులను స్నేహమే దగ్గర చేస్తుందని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. 29 ఏళ్ల తర్వాత జరిగిన ఈ ఆత్మీయ కలయిక పాత జ్ఞాపకాలను మళ్లీ సజీవం చేస్తూ అందరిలోనూ భావోద్వేగాలను నింపింది.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ స్నేహ బంధాలను మరింత బలోపేతం చేసుకున్నారు. ఈ అపూర్వ కలయిక జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా నిలుస్తుందని వారు ఆనందం వ్యక్తం చేశారు.

# న్యావనంది గ్రామంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**సిరికొండ, జూన్ 5 (జనం సాక్షి):**నిజామాబాద్ రూరల్ జిల్లా సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.
కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి కింది దీపా నరేందర్, ఉపసర్పంచ్ కల్లోళ గంగాధర్, జీపీ కార్యాలయ పాలకవర్గ సభ్యులు, వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, చెట్లను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు.
చెట్లు మనకు ప్రాణవాయువును అందించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని పెంచాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు, గ్రామ యువత, మహిళలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## యూరియా కోసం రైతుల అవస్థలు.. డీలర్ల అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



సిరికొండ, జూన్ 5 (జనం సాక్షి): యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కొందరు ఎరువుల డీలర్లు అక్రమాలకు పాల్పడుతూ రైతులను దోపిడీ చేస్తున్నారని బీజేపీ మండల కార్యదర్శి దర్పల్లి బాబురావు ఆరోపించారు. యూరియా విక్రయాలతో పాటు రైతులకు అవసరం లేని ఇతర ఉత్పత్తులను బలవంతంగా కొనుగోలు చేయిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు.మూడు యూరియా బ్యాగులు కొనుగోలు చేస్తే తప్పనిసరిగా ఒక పురుగుమందు లేదా గంట మందు ఇతర ఉత్పత్తి బ్యాగ్ను కూడా కొనుగోలు చేయాలని రైతులపై ఒత్తిడి తీసుకురావడం పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు. రైతులకు అవసరం లేని వస్తువులను కొనుగోలు చేయాలని బలవంతపెట్టడం వ్యాపార నిబంధనలకు విరుద్ధమని తెలిపారు .ఒకవైపు యూరియా యాప్ సమస్యల కారణంగా రైతులు ఎరువుల కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొనగా, మరోవైపు యూరియా కొరతను ఆసరాగా చేసుకుని కొందరు డీలర్లు అక్రమంగా ఇతర ఉత్పత్తులను అంటగట్టి విక్రయించడం రైతులపై అదనపు ఆర్థిక భారం మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్నయూరియాను రైతులకు ఎలాంటి షరతులు లేకుండా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు .వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, యూరియా విక్రయాలతో ఇతర ఉత్పత్తులను బలవంతంగా విక్రయిస్తున్న డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు తగినంత యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టడంతో పాటు అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి యూరియా దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలని బీజేపీ మండల కార్యదర్శి దర్పల్లి బాబురావు విజ్ఞప్తి చేశారు.

## గడ్కోల్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



సిరికొండ, జూన్ 5 (జనం సాక్షి):ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. గడ్కోల్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్ఓ బి. రవీందర్, ఎంపీడీఓ కె.ఆర్. మనోహర్ రెడ్డి హాజరై పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాంద్ర లత శంకర్, ఉపసర్పంచ్ రోక్కం సంపత్, ఏపీఓ రాజశేఖర్, వార్డు సభ్యులు గుద్దెటి లక్ష్మి, కొమ్మటి గంగాధర్, తలారి హేమంత్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, చెట్ల పెంపకంతోనే పచ్చదనం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో గడ్కోల్ గ్రామంలో పర్యావరణ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.

# ఎడపల్లిలో మేకల సంత ప్రారంభం



ఎడపల్లి, జూన్ 5 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం మేకల సంతను సర్పంచ్ కందగట్ల రాంచందర్ చేతుల మీదుగా గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామస్తుల సౌకర్యంతో పాటు సుదూర ప్రాంతాలకు చెందిన ప్రజలు, వ్యాపారస్తుల సౌలభ్యం కోసం ఎడపల్లి మండల కేంద్రంలోని అంగడి బజారులో మేకల సంతను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉండడంతో ప్రతి ఒక్కరికి ఎంతో అనువుగా ఉంటుందని అందువల్ల వ్యాపారస్తులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా ఆరె కటిక సంఘం అధ్యక్షులు, వ్యాపారస్తుల సహకారంతో మేకల సంత దినదిన అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. మేకల సంత ఏర్పాటుకు కృషి చేసిన జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, బోధన్ డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజుతో పాటు బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లా ఎంపీ అరవింద్ ధర్మపురి లకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాధర్, వార్డు మెంబర్లు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్, ఎడపల్లి సహకార సంఘం చైర్మన్ పోల మల్కారెడ్డి, గ్రామ పెద్దలు బంజ కామప్ప, బంజ శంకర్, సుభాష్ జనగం మోహన్ రెడ్డి కటకం పెద్ద సాయిలు మాణిక్ ఎల్లయ్య యాదవ్, జోగ్గరి మోహన్, నాయుడు పోతన్న, రెడ్డి, మల్లెపూల శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎడపల్లి గ్రామస్తులు వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్మీలో ఎంపిక అయిన యువకునికి ఘన సన్మానం



బోధన్, జూన్ 5 ( జనంసాక్షి ) : సాలూర మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన ఐ ఈశ్వర్ భారత ఆర్మీలో ఎంపిక అయినందున శుక్రవారం ఎన్ ఎస్ యుఐ విద్యార్థి విభాగం బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ కుమార్ చిద్రపు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఖాజాపూర్ గ్రామం నుంచి తొలిసారిగా భారత ఆర్మీలో ఎంపిక కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఇందరు ఈశ్వర్ సాధించిన ఈ విజయం గ్రామ యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన వల్ల మా ఖాజాపూర్ గ్రామానికి మంచి గుర్తింపు, పేరు ప్రతిష్టలు వస్తాయని, దేశ సేవలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అనిల్ కుమార్ చిద్రపు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతం నాగయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్, చిద్రపు గంగారాం, గ్రామ పంచాయతీ కార్యదర్శి శైలజ, విఠల్, నీలపు హన్మంతు, శ్రీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఘనంగా జర్నలిస్ట్ బాషెట్టి హరీష్ ఉత్తమ పాత్రికేయ పురస్కార ప్రధానం



మెట్ పల్లి, జూన్ 5( జనం సాక్షి )ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన పత్రికారంగం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య బలమైన వారధిగా నిలుస్తోందని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ అధ్యక్షుడు కేశిరాజు రాంప్రసాద్ అన్నారు. జాతీయ తెలుగు సారస్వత పరిషత్, తెలుగు భాషా చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో వార్షిక 'ఉత్తమ పాత్రికేయ పురస్కార' ప్రదానోత్సవం శుక్రవారం శ్రీకాళహస్తిలోని గంగా సదన్‌లో అత్యంత వైభవంగా జరిగింది?ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వప్రధాన సలహాదారు మహమ్మద్ అహ్మద్ షరీఫ్, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీమతి ఉమ వెన్నం, ప్రముఖ జర్నలిస్ట్ బాషెట్టి హరీష్ కు 'ఉత్తమ పాత్రికేయ పురస్కారాన్ని' అందజేసి ఘనంగా సత్కరించారు.?ఈ సందర్భంగా పరిషత్ అధ్యక్షుడు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ సత్యనిష్ఠతో కూడిన జర్నలిజం అభినందనీయమని సమాజంలోని అన్యాయాలను ఎండగడుతూ, ప్రజా సమస్యలపై నిరంతరం కలం యోధులుగా పోరాడే పాత్రికేయుల సేవలుఅమూల్యమైనవన్నారు. సత్యనిష్ఠ, ధైర్యం, నిబద్ధతలతో విధి నిర్వహణ చేస్తూ, సమాజ చైతన్యానికి తోడ్పడుతున్న జర్నలిస్టులను గౌరవించుకోవడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు.పురస్కార గ్రహీతలకు అభినందనలుదేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే పాత్రికేయుల బాధ్యత ఎంతో కీలకమైందని అన్నారు. అవార్డు అందుకున్న బాషెట్టి హరీష్‌తో పాటు, ప్రతి ఏటా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి దినపత్రిక సంపాదకులు నాంపల్లి శ్రీనివాస్, పలువురు ప్రముఖులు, భాషాభిమానులు, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

### మొక్కలు నాటిన సర్పంచులు, అధికారులు



ఎడపల్లి, జూన్ 5 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలు విరివిగా నాటారు. అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి పర్యావరణాన్ని పరిరక్షిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. మేడిపల్లి మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి గంగాధర్ లు మొక్కలు నాటారు. అలాగే మండలంలోని మిగతా గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యదర్శులు తమ పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకొని మొక్కలను విరివిగా నాటారు. అలాగే ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా చర్యలు తీసుకోవడంతో పాటు చెత్తను బహిరంగ ప్రదేశాలలో వేయకుండా పంచాయతీ అధికారులు సూచించిన ప్రాంతాల్లో వేసే విధంగా అధికారులు ప్రజలను చైతన్యవంతులను చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గడ్డం చంద్ర శేఖర్ రెడ్డిని పార్టీ నుంచి తొలగించాల్సిందే

### కాంగ్రెస్ శ్రేణుల డిమాండ్



**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 05 (జనంసాక్షి)**గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కి షోకాస్ నోటీస్ ఇచ్చిన మల్లు రవి కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్. కోవర్టులు కావాలా అంటూ మండి పడ్డారు. 35 సంవత్సరాల నుండి పార్టీలు మారకుండా కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్న నిఖార్సయిన కాంగ్రెస్ సైనిక కార్యకర్తలు కావాలా, ఇతరులు కావాలనేది అధిష్టానమే తేల్చాలన్నారు. గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసే వరకు వదిలే ప్రసక్తే లేదన్నారు. అవసరమైతే గాంధీయవాదం లో గాంధీ భవన్ వద్ద నిరాహార దీక్ష కైనా సిద్ధమే అని తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన నియోజకవర్గ మండల అధ్యక్షులు గ్రంధాలయ చైర్మన్ మాజీ మండలాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులుసీనియర్ నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి నష్టపరిచే కుట్ర జరుగుతుందన్నారు. 2023 తర్వాత టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఒక ముఠాగా ఏర్పడి కోవర్టు రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తు, అస్థిరపరుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలకు రాష్ట్రస్థాయి పర్యావరణ పురస్కారం



**కరీంనగర్ టౌన్, జూన్ 05 ( జనం సాక్షి)**కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి) రాష్ట్రస్థాయి అత్యుత్తమ పర్యావరణహిత కళాశాలగా ఎంపికై ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకుంది. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పర్యావరణ హిత ప్రాజెక్టులో భాగంగా ఈ అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట రామకృష్ణ స్వీకరించారు. కళాశాల చేపడుతున్న పర్యావరణహిత కార్యక్రమాలను మంత్రి అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత విస్తృత స్థాయిలో నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి గుగులోతు రవి, ప్రిన్సిపల్ సెక్రటరీ అహమ్మద్ నదీం, సీనియర్ ప్రొఫెసర్ డబ్ల్యూ.జి. ప్రసన్నకుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో మొక్కల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల కోసం కృషి చేస్తున్న డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి సేవలను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ అవార్డు సాధనలో ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ, ఎకో క్లబ్‌వాలంటీర్లు, బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి కీలక పాత్ర పోషించిందన్నారు.

### ప్రత్యేక సమగ్ర సవరణపై మండల స్థాయి కార్యశాల



**మల్లాపూర్, జూన్ 05(జనంసాక్షి)** మండలం కేంద్రంలో బిఎల్ ఏ –2 ల ఎస్ ఐ ఆర్ ప్రత్యేక సమగ్ర సవరణపై మండల కార్యశాల అలాగే బిఎల్ ఏ –2 ల కోసం "ఎస్ ఐ ఆర్ – ప్రత్యేక సమగ్ర సవరణ" కార్యక్రమంపై ఈరోజు మండల కార్యశాల నిర్వహించడమైనది. మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో , జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసన్ పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల జాబితా సవరణ, బిఎల్ ఏ–2ల బాధ్యతలు మరియు స ఎస్ ఐ ఆర్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతపై దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితాలో లోపాలు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు నమోదయ్యేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ బలోపేతం కోసం క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మరియు బి ఎల్ ఏ 2 లు పాల్గొన్నారు. తధానంతరం ఏక్ పేడ్ మా కే నామ్" (అమ్మ పేరుతో ఒక మొక్క) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, ఈరోజు మల్లాపూర్ మండలం కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు జరిగిన "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. మనకు జన్మనిచ్చిన అమ్మను ఎలా గౌరవిస్తామో, మనకు జీవాన్నిచ్చే ప్రకృతిని కూడా అలాగే కాపాడుకోవాలి. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ అమ్మ పేరు మీద ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ




**గంభీరావుపేట జూన్05 ( జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన (౧=ా) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట టిఆర్ఎస్ మండల ఇంచార్జ్ కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర అబ్జ అబ్జర్వ్ డ్ ధరణి రాణి. జిల్లా ఇన్చార్జిలు వరద సతీష్. సుధాకర్ సుమలత శర్మ. మజీద్. సంపత్ పాల్గొని మండలంలో మహనీయుల అంబేద్కర్ గాంధీ. విగ్రహాలకు తెలంగాణ తల్లి పూలమాలలు వేసి అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి మండల ఇన్చార్జి కూర సురేష్ పటేల్ తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన ( టిఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండా పండుగ వైభవంగా కొనసాగుతోంది. మే 20 నుంచి జూన్ 20 వరకు నెల రోజుల పాటు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించుకుంటూ తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటైందని అన్నారు. పలు రాజకీయ, సామాజిక అంశాలపై ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు ప్రకటించాలని కోరారు. అలా జరగకపోతే తెలంగాణ ఉద్యమం తరహాలో ప్రభుత్వంపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అమరుల స్థూపం ఆవిష్కరణపై హెచ్చరిక తెలంగాణ అమరుల స్థూపం 20 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ అధికారికంగా ఆవిష్కరించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు మజీద్. వరద సతీష్. సంపత్. భూస వేణు. సుధాకర్ సుమలత శర్మ . మండల నాయకురాలు శివమాల. ఎర్ర నరసయ్య. పాపారావు. పల్లె బాలయ్య. వివిధ మండలాల టిఆర్ఎస్ నాయకులు నాయకురాలు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 36 ఏళ్ల తర్వాత కలిసిన బాల్య మిత్రులు

### పోరుమల్లలో ఘనంగా 1990 ఏడవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జగిత్యాల జిల్లా, జూన్ 5 (జనంసాక్షి):**మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 1990 సంవత్సరంలో ఏడవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 36 ఏళ్ల అనంతరం ఒకేచోట చేరి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎన్నో సంవత్సరాల తర్వాత బాల్య మిత్రులు కలుసుకోవడంతో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన సంఘటనలు, ఉపాధ్యాయుల బోధనలు, ఆటలు, స్నేహబంధాలు, కలిసి గడిపిన మధుర క్షణాలను స్మరించుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, వివిధ వృత్తుల కారణంగా దేశంలోని పలు ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ, తమ స్వగ్రామానికి చేరుకుని ఈ సమ్మేళనం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. జీవిత ప్రయాణంలో ఎన్ని మార్పులు వచ్చినా పాఠశాల రోజుల జ్ఞాపకాలు ఎప్పటికీ మరిచిపోలేనివని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమను తీర్చిదిద్దిన గురువులను స్మరించుకుంటూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ జ్ఞాపికలు అందజేసుకున్నారు. భవిష్యత్తులో కూడా తరచూ కలుసుకుంటూ సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం గ్రామంలో సందడి వాతావరణాన్ని తీసుకువచ్చి అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం లో గుర్రాల జలంధర్, బోద మల్లారెడ్డి, మద్దూరి మల్లయ్య, బింగి గజేందర్, పొట్టవత్తిని గోపి, నారావేణి తిరుపతి, నరేల్లి బుమన్న, తిట్ల ఓబధ్య, పుట్ట నర్సయ్య, జంగా గంగరాజాం, రొడ్డ మల్లయ్య, దుబ్బాక రమేష్, కటుకం కొమురయ్య, నత్తిరెడ్డి రాజిరెడ్డి. పాల్గొన్నారు.

### స్వజాల దార బావి వద్ద మున్సిపల్ నర్సరీ స్థల పరిశీలన



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 5 (జనంసాక ్షి)**వేములవాడ మున్సిపల్ పరిధిలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు రానున్న వర్షాకాల సీజన్‌నులో మున్సిపల్ ద్వారా నర్సరీని ఏర్పాటు చేసేందుకు యంత్రాంగం కసరత్తు ప్రారంభించింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచనల మేరకు పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం విజయవంతం చేసేందుకు పాలకవర్గం ప్రణాళికలు రూపొందిస్తుదని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్ తో కలిసి స్వజల దార బావి వద్ద నర్సరీ ఏర్పాటుకు స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. స్థలం,నీటి వసతి, మొక్కల పెంపకానికి ఉన్న అనుకూలతలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశామన్నారు. వన మహోత్సవంలో భాగంగా మున్సిపల్ పరిధిలో దాదాపు 50 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రధాన రహదారులు, ఖాళీ స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలలో నాటడానికి వీలుగా పెద్ద ఎత్తున మొక్కలను నర్సరీలో సిద్ధంగా ఉంచాలని ఆదేశించమన్నారు. అధికారులు పక్కా ప్రణాళికతో ఏ ఏ వార్డులలో ఎన్ని మొక్కలు నాటాలి, వాటి సంరక్షణ బాధ్యతలు ఎవరు చూసుకోవాలనే దానిపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో వేములవాడను పచ్చని వనంగా తీర్చిదిద్దుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ లోకేష్, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు తోట రాజు, కొండ రాజ శేఖర్,మేనేజర్ సంపత్ రెడ్డి,ఏఈ అనన్య, సానిటేషన్ ఇన్స్పెక్టర్ సుకుమార్,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మాకి నాంపే ఏక్ పేడ్ అమ్మ పేరు మీద ఒక మొక్క

**సదాశివనగర్ జూన్ 5 (జనంసాక్షి)**భారత ప్రధానమంత్రి విజయవంతంగా 12 సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగాఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని, సదాశివనగర్ మండల బిజెపి అధ్యక్షులు కుంటా రాశీరెడ్డి ఆయన ఒక విశిష్టమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శుక్రవారం పర్యావరణ దినోత్సవం కావున పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రతి ఒక్కరి జీవితంలో అమ్మ స్థానాన్ని గౌరవిస్తూ "అమ్మ పేరిట ఒక మొక్క" నాటే మహత్తర ఉద్యమాన్ని ఆయన ప్రారంభించారు. దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన ఈ 12 ఏళ్ల ప్రస్థానానికి గుర్తుగా, ప్రకృతి మాతను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రధాని పేర్కొన్నారు. కన్నతల్లిపై ఉన్న ప్రేమను, నేలతల్లిపై ఉన్న బాధ్యతను చాటిచెప్పేలా దేశప్రజలందరూ తమ అమ్మ పేరిట ఒక ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని తీసుకున్న ఈ పచ్చని నిర్ణయంపై దేశవ్యాప్తంగా సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి



**మేట్ పల్లి జగిత్యాల జిల్లా జూన్ 05(జనం సాక్షి):** మన చుట్టూ ఉన్న గాలి, నీరు, నేల, చెట్లు మరియు వన్యప్రాణులను సంరక్షించడమే పర్యావరణ రక్షణ అని, ఇది మన అందరి బాధ్యత అని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆమె మెట్ పల్లి కోర్టు ఆవరణలో అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడటానికి, మొక్కలు నాటడంతో పాటూ కాలుష్య నివారణకు భారత ప్రభుత్వం 'పర్యావరణ పరిరక్షణ చట్టం - 1986 తీసుకువచ్చిందన్నారు. మానవ మనుగడకు, ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం పర్యావరణ రక్షణ అత్యంత ఆవశ్యకమని అన్నారు. నేడు కాలుష్యం, అడవుల నరికివేత వల్ల ప్రకృతి సమతౌల్యం దెబ్బతింటోందని దీనిని నివారించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమం లో అటవీ శాఖ అధికారులు అరుణ్ కుమార్, మౌనిక, చైతన్యశ్రీ, ప్రదీప్, మధుసూదన్, సాయిరాం, నవీన్ కుమార్, గణేష్, బార్



అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, కుమారం శ్రీనివాస్, గంద్ర ప్రవీణ్ రావు, గడ్డం శంకర్ రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, బోడ లక్ష్మణ్, బద్దం లక్ష్మారెడ్డి, ఒజ్జెల శ్రీనివాస్, పసునూరి సుదర్శన్, నేరెళ్ల శ్రీధర్, మన్నె గంగాధర్, బిగుల్లా శంకర్, నీరటి రమణ, తలారి రాజశేఖర్, ఆకుల సురక్ష, మామిడిపల్లి విజయలక్ష్మి, కాజీపేట స్రవంతి, మాలేపు సంధ్యారాణి, మరియు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెంబర్‌షిప్ పెంచుకుని పార్టీ పటిష్టం చేసుకోవాలి

### సిరిసిల్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి తుల ఉమ



**సిరిసిల్ల టౌన్ జూన్ 5 (జనం సాక్షి)** ప్రతి వార్డులో, బూత్ స్థాయిలో బి,ఆర్,ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఇద్దరిని ఎన్నుకుని ప్రతి వార్డుపై, బూత్ పై పట్టు సాధించాలని, బి,ఆర్,ఎస్ పార్టీ కార్యకర్తలకు సిరిసిల్ల నియోజకవర్గ బి,ఆర్,ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి తుల ఉమ పలు సూచనలు ఇచ్చారు. సిరిసిల్లలోని 6వ, 21వ, 25వ, 32వ, 36వ వార్డులలో మొత్తం ఐదు వార్డులలో ఓటరు నమోదు ప్రక్రియపై కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తుల ఉమ మాట్లాడుతూ ప్రతి వార్డులో బూత్ అధ్యక్షులుగా ఎన్నికైన వారికి ప్రతి ఓటర్ పైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అధ్యక్షులతో పాటు ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలన్నారు. కలిసికట్టుగా ఉంటూ దొంగ ఓట్లను నివారించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గతంలో కె,సి,ఆర్, కేటీఆర్ లు చేసిన ఈ ప్రాంత అభివృద్ధి పనుల వల్ల ప్రజల్లో బి,ఆర్,ఎస్ పార్టీపై నమ్మకం ఏర్పడిందని, భవిష్యత్తులో అభివృద్ధి ఎలా చేయాలో ప్రణాళికా ప్రకారం పార్టీ ముందుకెళు తుందన్నారు. ఆన్ లైన్ మెంబర్షిప్ ను గతంలో 33వేలకు పైగా చేసుకోవడం జరిగిందని, ఈసారి ఇంకా పెంచుకునే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఇంటింటికీ ట్యాబును తీసుకువెళ్లి ఆన్ లైన్ ద్వారా మెంబర్షిప్ చేశాక వాళ్లకు ఐడెంటిటీ కార్డు అందించే విధంగా పార్టీ దృష్టికి తీసుకువెళతామన్నారు. మెంబర్షిప్ పెంచుకొని పార్టీని పటిష్టం చేసుకోవాలన్నారు. రాబోవు రోజుల్లో ప్రజల ఆకాంక్ష మేరకు సీఎంగా కేసీఆర్ ను చేసుకోవాలని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, బి,ఆర్,ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి, కౌన్సిలర్లు దూడం రజనీ శ్రీనివాస్, బింగి రాంబాబు, ఎలుక వెంకటేశం, కల్లూరి రేణుక రాజు, సయ్యద్ అక్రమ్, బి,ఆర్,ఎస్ పార్టీ నాయకులు తాటి వెంకన్న, బూర భాస్కర్ (బాబి), తాటి పద్మ, బూట్ల మోహన్, కట్ల సంజీవ్, శ్రీగాధ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# వెహికల్ నంబర్ ప్లేట్ తొలగింపుపై ప్రత్యేక డ్రైవ్

**సిరిసిల్ల టౌన్ (జనంసాక్షి)** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నంబర్ ప్లేట్ తొలగింపు, నంబర్ ప్లేట్ మార్ఫింగ్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా 20 వాహనాలు గుర్తించి జరిమానా విధించి,ఆయా వాహన యజమానుల ఆధ్వర్యంలో నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేయించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ శ్రీనివాస్ తెలిపారు. వాహనాలకు నంబర్ ప్లేట్ తొలగించి లేదా నంబర్లు స్పష్టంగా కనిపించకుండా మార్ఫింగ్ చేసి వాహనాలు నడపడం,చట్టవిరుద్ధమని,ఇటువంటి చర్యలపై కఠినంగా వ్యవహ రించడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనదారుడు తన వాహనానికి నంబర్ ప్లేట్‌ను స్పష్టంగా కనిపించే విధంగా తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సరైన నంబర్ ప్లేట్లు ఉండటం వల్ల దొంగిలించబడిన వాహనా లను గుర్తించడం, నేరాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం సులభమవుతుందని పేర్కొన్నారు. వాహన దారులు నంబర్ ప్లేట్ లేకుండా, నంబర్ ప్లేట్‌కు అడ్డుగా వస్తువులు ఏర్పాటు చేసి, లేదా నంబర్లు పూర్తిగా కనిపించకుండా, సగం నంబర్లు తొలగించి వాహనాలు నడిపితే చీటింగ్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిఐ వెంట ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## సిఎఎస్ పదోన్నతుల్లో జూనియర్ లెక్చరర్ సేవల పరిగణనపై అధ్యాపకుల సంబరాలు



**కరీంనగర్ టౌన్, జూన్ 5 (జనంసాక్షి) :** డిగ్రీ లెక్చరర్ల సిఎఎస్ పదోన్నతుల్లో జూనియర్ లెక్చరర్ సేవలను పరిగణనలోకి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పూర్వ కరీంనగర్ జిల్లా అధ్యాపకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రాంగణంలో టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉన్నత విద్యా జేఏసీ చైర్మన్ డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు బ్యాండ్ మేళాలు, టపాసులు, నృత్యాలతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాథమిక సభ్యుల ప్రయోజనాల సాధనే సంఘం ప్రధాన లక్ష్యమని, ఈ జీవో సాధనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి, డాక్టర్ జి. శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఆడెపు శ్రీనివాస్, డాక్టర్ ఎం. సత్యప్రకాశ్, డాక్టర్ మల్లారం శ్రీనివాస్ రెడ్డి, ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

**గోదావరిఖని, జనంసాక్షి :** పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోదావరిఖని లోని అదనపు జిల్లా న్యాయస్థానం ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు.అనుకున్న స్థాయిలో చెట్లు లేకపోవటం తో కాలుష్యం,వేడి పెరిగి వాతావరణ సమతుల్యాత లోపించిందన్నారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్య వరణాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం కోర్ట్ ఆవరణలో మున్సిఫ్ మేజిస్ట్రేట్ లు ,బార్ అసోసియేషన్ నాయకులు మొక్కలు నాటారు.ఇక్కడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్ రెడ్డి ,1,2 వ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ లు స్వారిక,శ్రీనిజ కోహిల్కర్ తో పాటు బార్ కౌన్సిల్ సభ్యురాలు చందాల శైలజ ,బార్ అసోసియేషన్ ప్రతినిధులు గుజ్జెటి సత్యనారాయణ,కుడిది వెంకటేష్,గజ్జెల ప్రసన్న ,జవ్వాజి శ్రీనివాస్,చిదురాల రమేష్,షాహనవాజ్ ఖాన్ ,వన్ టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి ఉన్నారు.

## వ్యవసాయ కార్మికులకు రూ.12 వేల హామీ ఏమైంది?: సుంకరి సంపత్




**కరీంనగర్ టౌన్, జూన్ 05 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని ఆల్ ఇండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం, ఉపాధిహామీ కార్మికులకు 250 రోజుల పని, పెన్షన్ పెంపు, ఇళ్ల స్థలాల పంపిణీ వంటి ఎన్నికల హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని విమర్శించారు.జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజాపాలన విజయాలపై ప్రచారం చేస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో ప్రజలపై భారం మోపుతోందని, ఉపాధిహామీ కార్మికులకు చెల్లింపులు ఆలస్యం చేస్తున్నదని విమర్శించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్నాయని, హామీల అమలు కోసం ప్రజలను సమరశీల పోరాటాలకు సిద్ధం చేస్తామని సుంకరి సంపత్ హెచ్చరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రాయికంటి శ్రీనివాస్, నాయకులు మిరాల రవి, బి.ఎస్. వెంకటేష్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో మెగా కేర్, సిటీ కేర్ ఫార్మసీల ప్రారంభం



**కరీంనగర్ టౌన్, జూన్ 05 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో మెగా కేర్ ఫార్మసీ, అశోక్‌నగర్‌లో సిటీ కేర్ ఫార్మసీలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ షేక్ యూసుఫ్, డివిజన్ నాయకులు నేతి రవి వర్మ, కర్ర సూర్యశేఖర్, గూడెల్లి రాజ్‌కుమార్, జెల్లోజీ హరికృష్ణతో పాటు ఫార్మసీ నిర్వాహకులు ఈ. సత్యనారాయణ, అజయ్, సుమన్, సాగర్, అనిల్, నరేష్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫార్మసీల విజయవంతమైన నిర్వహణకు శుభాకాంక్షలు తెలిపారు.



# డివైడర్ మధ్యలో మొక్కలు నాటండి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూన్ 05 (జనం సాక్షి) :** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) జంక్షన్ సుందరీకరణ పనుల్లో భాగంగా ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) జంక్షన్ లో సిరిసిల్ల మున్సిపల్ ఆద్వర్యంలో జంక్షన్ సుందరీకరణ, జోట, వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు సంబంధించిన విగ్రహాలు, గ్రీనరీ, మొక్కల ఏర్పాటు పనులు కొనసాగుతుండగా, శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.వస్త్ర పరిశ్రమలో వస్త్ర ఉత్పత్తిలో వివిధ దశలకు చెందిన విగ్రహాలు ఏర్పాటు చేయగా.వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి,అధికారులను అభినందించారు.జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన డివైడర్ల మధ్యలో మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ సూచించారు. త్వరితగతిన అన్ని సుందరీకరణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఇట్టి పరిశీలనలో మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, డీఈ వాణి ఉన్నారు.

# విద్యార్థుల్లో చైతన్యం పెంపే లక్ష్యం

### అడ్వకేట్ మెతుకు హేమలత పటేల్



**కరీంనగర్ టౌన్, జూన్ 05 ( జనం సాక్షి) :** కరీంనగర్ తిమ్మాపూర్లోని జ్యోతిష్మయి కళాశాలలో నిర్వహించిన ఎన్‌సీసీ కార్యక్రమంలో పాఠశాల, కళాశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులకు మోటివేషన్, చైల్డ్ ప్రొటెక్షన్, ఉమెన్ ఎంపవర్‌మెంట్, సోషల్ మీడియా అవగాహన, క్రమశిక్షణ, గౌరవప్రద ప్రవర్తన (డిగ్నిటీ), సమయపాలన (పంక్చువాలిటీ) వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మెతుకు హేమలత పటేల్ మాట్లాడుతూ, విద్యార్థులతో విలువైన అంశాలను పంచుకునే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ సేవలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను అలవరుచుకోవాలని సూచించారు.

## మామిడి కుంట కట్ట మైసమ్మకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన ఉపాధి హామీ కూలీలు



**సిరికొండ, జూన్ 5 (జనం సాక్షి):** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని పెద్ద వాల్గోట్ గ్రామంలో మామిడి కుంట కట్ట మైసమ్మ తల్లికి ఉపాధి హామీ కూలీలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు తలకట్ల సాగర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఐక్యంగా పాల్గొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారని తెలిపారు. అమ్మవారి కృపతో గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నెలకొనాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, వార్డు సభ్యులు, కరోబార్, సెక్రటరీ, ఉపాధి హామీ కార్మికులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే ప్రాముఖ్యం: ఎంపీవో



**పెద్ద కొడప్గల్ జూన్ 05 (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణే ప్రాముఖ్యమని ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్ద కొడప్గల్ మండలంలోని పోచారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు హాజరైనారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలాజీ, ఉపసర్పంచ్ రాజు, ఇంచార్జీ కార్యదర్శి ఆశిష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సీపీఆర్, ఏఈడీపై అవగాహన అవసరం

### డాక్టర్ సీహెచ్ పరశురాం



**రాయికల్ జనంసాక్షి :** రాయికల్ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడడంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్), ఏఈడీ (ఆటోమేటెడ్ ఎక్స్‌టర్నల్ డిఫిబ్రిలేటర్) కీలక పాత్ర పోషిస్తాయని ప్రతిమ ప్రోగ్రాం మేనేజర్ స్కిల్స్ సిమ్యులేషన్ సీహెచ్ పరశురాం అన్నారు.ప్రతిమ ఫౌండేషన్, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సంయుక్తంగా నిరుద్యోగ యువతకు అందిస్తున్న హోం ఎయిడ్ హెల్త్, టైలరింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న యువతీ యువకు లకు శుక్రవారం సీపీఆర్,ఏఈడీ వినియోగంపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు...గుండె అకస్మాత్తుగా పనిచేయడం ఆగిపోయిన సమయంలో అంబులెన్స్ వచ్చే వరకు సీపీఆర్ అందించడం ద్వారా బాధితుడి ప్రాణాలను కాపాడే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.అలాగే ఏఈడీ పరికరం గుండె స్పందనను విశ్లేషించి అవసరమైతే విద్యుత్ షాక్ అందించడం ద్వారా సాధారణ గుండె స్పందనను పునరుద్ధరించడంలో సహాయపడుతుందని వివరించారు. ఏఈడీ పరికరాలు సాధారణ ప్రజలు కూడా వినియోగించగలిగేలా రూపొందించబడ్డాయని,అత్యవసర సమయాల్లో ఇవి ఎంతో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. సీపీఆర్‌తో పాటు ఏఈడీని సమయానికి వినియోగిస్తే బాధితుడి ప్రాణాలు నిలబెట్టే అవకాశాలు రెట్టింపు లేదా అంతకంటే ఎక్కువగా పెరుగుతాయని చెప్పారు. పాఠశాలలు,కళాశాలలు, కార్యాలయాలు,ప్రజా ప్రదేశాల్లో ఏఈడీ పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్, ఏఈడీ వినియోగంపై శిక్షణ పొందాలని, ప్రాణాలను కాపాడే ఈ నైపుణ్యాలను నేర్చుకోవడం సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. జీఎంఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.మహేష్, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ గీతారెడ్డి, ఆర్గనైజర్ రఘుపతి,శ్యామల, సిబ్బంది ప్రమోద్,నాగేందర్,చిరంజీవి, కృష్ణవేణి, వనిత పాల్గొన్నారు.

## బోధన్ రూరల్ ఎస్సైగా రాజశేఖర్



**బోధన్, జూన్ 5 (జనంసాక్షి) :** బోధన్ రూరల్ ఎస్సైగా రాజశేఖర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మచ్చేందర్ రెడ్డిని ఎస్ బికి బదిలీ చేయగా మాక్లూరు మండల ఎస్సైగా విధులు నిర్వహించిన ఎం రాజశేఖర్ బోధన్ రూరల్ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని బాధితులు నేరుగా స్టేషన్ కు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. బోధన్ రూరల్ పరిధిలోని గ్రామాలలో పేకాట, గంజాయి, అక్రమ ఇసుక రవాణా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని రూరల్ ఎస్సై రాజశేఖర్ అన్నారు.

# కాలుష్యంతో మానవ మనుగడకు ముప్పు

### బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పూసల ప్రభావతి రెడ్డి



**హుజురాబాద్, జూన్ 5 (జనం సాక్షి ) :** వాతావరణ కాలుష్యం మానవ మనుగడకు ముప్పుగా పరిణమిస్తోందని, మానవ తప్పిదాలు, ఆధునిక జీవన విధానం ఆచరణ, ప్లాస్టిక్ విస్తృత వినియోగం జీవ వైవిధ్యాన్ని దెబ్బతీసి పర్యావరణానికి హాని కలిగిస్తున్నాయని, దీని నివారణకు విరివిగా మొక్కలు నాటాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు పూసల ప్రభావతి రెడ్డి కోరారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభావతి రెడ్డి మాట్లాడుతూ... చెట్లు ఉంటేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, విపరీతమైన ఎండలు, పర్యావరణ కాలుష్యం వంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే చెట్లను పెంచడం చాలా అవసరమన్నారు. తమవంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి పచ్చదనంతో నింపాలని కోరారు. రోజు రోజుకు దెబ్బతింటున్న పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పాలిథిన్, ప్లాస్టిక్ వాడకానికి దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన వాతావరణ నిర్మాణానికి సహకరించాలన్నారు. బావితరాలకు బంగారు భవిష్యత్ ను అందించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై నిరంతరం అధికారులు, ప్రజాప్రతి నిధులు అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం నింపాలని ప్రభావతి రెడ్డి కోరారు.



## దుంద్రపల్లిలో స్మశానవాటిక, కంపోస్ట్ షెడ్ల పరిశీలన

**బోయినపల్లి జూన్ 05 (జనంసాక్షి)** బోయిన్ పల్లి మండలం దుంద్రపల్లి గ్రామంలో స్మశానవాటిక, కంపోస్ట్ షెడ్డు పరిస్థితులను జిల్లా, మండల స్థాయి అధికారులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఏపీడీ) నరసింహులు, మండల పరిషత్ అధికారి శ్రీధర్ గౌడ్, ఆర్ఐ మనోజ్ కుమార్, ఈసీ, టీఎల్‌లు గ్రామంలోని స్మశానవాటిక, కంపోస్ట్ షెడ్డు వద్ద స్థల పరిశీలన నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య ఆధ్వర్యంలో గ్రామ పాలకవర్గ సభ్యులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్మశానవాటిక, కంపోస్ట్ షెడ్డు వినియోగంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని, సాధ్యం కాకపోతే మరొకచోట స్మశాన వాటిక కంపోస్ట్ షెడ్డు మంజూరు చేయాలని కోరారు. సమస్య ను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఉపసర్పంచ్ కందుల గంగారెడ్డి, వార్డు సభ్యులు మంద వెంకటేష్ గౌడ్, చిర్రా వంశీకృష్ణ, ముచ్చ సుమలత, గ్రామ ప్రజలు,పాల్గొన్నారు.

## భిక్కనూరు మండల పశువైద్యాధికారిగా మౌనిక



**భిక్కనూరు జూన్ 05 (జనం సాక్షి) :** భిక్కనూరు మండల కేంద్రంలో పశు వైద్యాధికారిగా ఇక్కడ విధులు నిర్వహించిన డాక్టర్ దేవేందర్ బదిలీపై వెళ్లారు,వారి స్థానంలో పాల్వంచ మండలం భవానిపేట లో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మౌనిక భిక్కనూరు మండల పశువైద్యాధికారిగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు, డాక్టర్ మౌనిక మాట్లాడుతూ మండలంలోని పాడి రైతులకు అందుబాటులో ఉండి పశువులకు కావలసిన వైద్య పరీక్షలు తన దృష్టికి రాగానే వెంటనే స్పందించి వైద్యం అందించడానికి ముందుంటానని సూచించారు,రైతులు మాతో సహకరించి పశువులకు కావలసిన వైద్యం గురించి సంప్రదించిన వెంటనే వైద్యం అందించడానికి అన్నివేళలా సమయస్ఫూర్తితో ఉంటామని తెలిపారు,ఈక్రమంలో భిక్కనూరు పాలకేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ మౌనికను శాలువాతో సత్కరించారు,ఈక్రమంలో అధ్యక్షులు బత్తుల రాజు,ఉపాధ్యక్షులు బచ్చగారి సిద్ధరాములు,పాలకవర్గ సభ్యులు సిబ్బంది ముదాం సురేష్, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాన్సూన్ సీజన్‌ను సమర్థంగా ఎదుర్కోవాలి

## ప్రకృతి వైపరీత్యాలు నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై పోలీస్ అధికారులతో సమీక్షా




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 05 (జనంసాక్షి) :** శుక్రవారం పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో రాబోయే రోజులలో మాన్సూన్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని భారీ వర్షాలు , ఆకస్మిక వరదలు , చెరువులు మరియు వాగులు పొంగిపొర్లడం , రహదారులు దెబ్బతినడం , చెట్లు మరియు విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పోలీస్ శాఖ చేపట్టాల్సిన ముందస్తు చర్యలు , అత్యవసర పరిస్థితుల్లో స్పందించాల్సిన విధానంపై పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య కమిషనరేట్ పరిధిలోని అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల ప్రాణాలు , ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వరదలకు గురయ్యే లోతట్టు ప్రాంతాలు , ప్రమాదకర వంతెనలు , వాగులు , చెరువులు , కాలువలు , జలాశయాలు , పురాతన ఇండ్లు విరిగిపడే అవకాశమున్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు , అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ , ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటల పాటు అందుబాటులో ఉండాలని , అత్యవసర సమాచారం అందిన వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ ఏసీపీలు ప్రకాష్ , వెంకటేశ్వర్ రెడ్డి , శ్రీనివాస్ , మస్తాన్ అలీ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , మల్లేష్ ,సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ అంజయ్య , పి.సి.ఆర్ ఇన్స్పెక్టర్ వీరయ్య , సీఐలు , ఎస్. హెచ్. ఓ లు మరియు ఐటీ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలు



**బోయినిపల్లి, జూన్ 05 (జనం సాక్షి)**చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం జన్మదిన వేడుకలను బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్ నేతృత్వంలో పార్టీ శ్రేణులు, నాయకులు ఈ ఉత్సవాలను సేవా కార్యక్రమాలతో పండుగ వాతావరణంలో జరిపారు.

ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్ తొలుత తడగొండ సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే సత్యం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, నిరంతరం ప్రజాసేవలో కొనసాగాలని స్వామివారిని వేడుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బోయినిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా వర్ధవెల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు సువీన్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పలువురు కాంగ్రెస్ నాయకులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను సువీన్ యాదవ్ ప్రత్యేకంగా అభినందించి, వారికి పండ్లు, జ్యూస్ అందజేశారు. ఈ సందర్భంగా సువీన్ యాదవ్ మాట్లాడుతూ.. తమ ప్రియతమ నాయకుడు మేడిపల్లి సత్యం మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. నిరంతరం ప్రజల పక్షాన నిలిచి సేవలు అందిస్తున్న ఆయన, భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ సేవా కార్యక్రమాల్లో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, వివిధ గ్రామాల కార్యకర్తలు, ఎమ్మెల్యే సత్యం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాటలు కామారెడ్డి ప్రజలు ఎవరు నమ్మరు

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్ప శ్రీనివాస్

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 05 (జనంసాక్షి) :** కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం దశాబ్దాలుగా శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్ అలీపై గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చేసిన కోట్ల లంచం ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్ప శ్రీనివాస్ అన్నారు. ఇవి కేవలం రాజకీయ ఉనికి కోసం, పబ్లిసిటీ పిచ్చితో చేసిన పూర్తి అవాస్తవ, నిరాధార, దిగజారుడు ఆరోపణలని తెలిపారు.

?4 కోట్లు తీసుకున్నారని నోటికొచ్చినట్టు మాట్లాడటం కాదు, దానికి సంబంధించిన ఒక్కటంటే ఒక్క ఆధారం నీ దగ్గర ఉందా? ఉంటే బయటపెట్టు, అంతేకాని గాలిలో దీపాలు పెట్టాలని చూడొద్దన్నారు. మున్సిపాలిటీలో మీము వచ్చాము అని ఓర్వలేక నీ అనుచరులతో కేసులు వేసిన విషయాలు మర్చి పోయావా? కామారెడ్డి అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఈ రకమైన బురదజల్లే రాజకీయాలకు తెరలేపాడన్నారు. తన వ్యక్తిగత స్వార్థం కోసం నాయకుల



వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తే ఇక పై ఊరుకోమన్నారు. గత 40సంవత్సరాలనుండి కామారెడ్డి నియోజకవర్గంని మౌలిక వసతుల రూప కల్పనలో షబ్బీర్ అలీ పాత్ర ఎలాంటిదో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని వివరించారు. కామారెడ్డి నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో సర్పంచ్‌లను గెలిపించిన ఘనత షబ్బీర్ అలీ గారిది. ఆయన నైతికతపై వేలెత్తి చూపించే స్థాయి, అర్హత చంద్రశేఖర్ రెడ్డికి అస్సలు లేదన్నారు. “రాజకీయాల్లో విమర్శలు ఉండాలి, కానీ అవి వ్యక్తిగత దూషణలుగా, నిరాధారమైన ఆరోపణలుగా మారితే ఇక పై చట్టపరమైన పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. నోరుంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే కామారెడ్డి కాంగ్రెస్ శ్రేణులు,ఇక్కడి ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. చంద్రశేఖర్ రెడ్డి తాను చేసిన అవాస్తవ ఆరోపణలపై బేషరతుగా క్షమాపణ చెప్పి, స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ నుండి రాజకీయాల నుండి తప్పుకుంటే మంచిదన్నారు. కామారెడ్డి వ్యాప్తంగా ఆయన వైఖరిని నిరసిస్తూ ప్రజల ముందు ఎండగడతామని తెలిపారు. పార్టీ క్రమశిక్షణా సంఘం వెంటనే స్పందించి, ఇతనిని కాంగ్రెస్ పార్టీ నుండి శాశ్వతంగా తొలగించాలని కోరుతున్నామన్నారు. సత్యానికి రంగులు పూయలేవు అబద్ధాల చంద్రశేఖర్ రెడ్డి ఇక పై పప్పులు కామారెడ్డిలో ఉడకవవని పేర్కొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**భిక్కనూరు జూన్ 05(జనం సాక్షి):** భిక్కనూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గురువారం మధ్యాహ్నం కురిసిన భారీవర్షానికి రోడ్లపైన ఆరబెట్టిన వరిధాన్యం తడిసి ముద్దయినది, మండలంలోని రామేశ్వర్ పల్లి వరికొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు, ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు పూర్తియిన ధాన్యాన్ని లారీలలో రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు,వర్షానికి తడిసిన ధాన్యాన్ని సైతం రైస్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ విక్టర్,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,మండల తాసిల్దార్ సునీత దేవి,ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి,ఆర్ఐ నజీముద్దీన్,అధికారులు పాల్గొన్నారు.

# పచ్చని భవిష్యత్తుకు బాటలు



**సిరికొండ, జూన్ 5 (జనంసాక్షి) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సిరికొండ మండలంలోని పెద్ద వాల్గొట్, చిన్న వాల్గొట్, కొండూరు, సిరికొండ గ్రామాల్లో మొక్కల నాటే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పెద్ద వాల్గొట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉపసర్పంచ్ టి. రాము, గ్రామ కార్యదర్శి రాజు, కారోబార్, ఏఎన్ఎం, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు మానవ మనుగడకు మూలాధారమని, స్వచ్ఛమైన గాలిని అందించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో చెట్ల ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. చెట్లు వర్షపాతాన్ని పెంచడంతో పాటు భూగర్భ జలాల సంరక్షణకు దోహదపడతాయని, పక్షులు, జంతువులకు ఆశ్రయం కల్పిస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని చెట్టుగా పెంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు. అదే విధంగా చిన్న వాల్గొట్, కొండూరు, సిరికొండ గ్రామాల్లో కూడా మొక్కల నాటే కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పచ్చదనం పెంపొందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

# కొదురుపాక, వెంకట్రావుపల్లిలో బస్సు షెల్టర్లు టాయిలెట్లు యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి



**బోయిన్‌పల్లి (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని కొదురుపాక, వెంకట్రావుపల్లి స్టేజీల వద్ద ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేకపోవడం పట్ల సీపీఎం మండల కన్వీనర్ గురిజాల శ్రీధర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, వృద్ధులు ఎండా వానా తట్టుకుంటూ బస్సుల కోసం నిరీక్షించాల్సి వస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బస్సు షెల్టర్లు, మహిళల కోసం టాయిలెట్లు, కొదురుపాక రౌండప్ బోర్డు సుందరీకరణ పనులు ఇప్పటికీ ప్రారంభం కాకపోవడం బాధాకరమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మహిళల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని యుద్ధ ప్రాతిపదికన బస్సు షెల్టర్లు, టాయిలెట్లు నిర్మించడంతో పాటు రౌండప్ బోర్డు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. లేనిపక్షంలో మహిళలను పెద్ద ఎత్తున సమీకరించి రహదారి దిగ్బంధం సహా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రామంచ అశోక్, నాయకులు కుడుకల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



# చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

## కలెక్టర్, మైనింగ్ అధికారికి గ్రామస్థుల ఫిర్యాదు

**వేములవాడ, జూన్ 5 (జనంసాక్షి):**వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామ చెరువులో అనుమతికి మించి మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గ్రామస్థులు, రైతులు జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా మైనింగ్ అధికారికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శాత్రాజుపల్లి గ్రామ చెరువు నుంచి 1000 క్యూబిక్ మీటర్ల మట్టిని మాత్రమే తరలించేందుకు జగిత్యాలకు చెందిన కాంట్రాక్టర్లు గంగధర్, జగన్ రాజుకు అనుమతి మంజూరైందని, అయితే గత ఐదు రోజులుగా మూడు పోక్లెయిన్లు, సుమారు 50 టిప్పర్ల సహాయంతో అనుమతికి మించి పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే దాదాపు 10 వేల క్యూబిక్ మీటర్లకు పైగా మట్టిని చెరువు నుంచి తరలించారని, ఇంకా మట్టి తవ్వకాలు కొనసాగుతున్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. దీంతో చెరువులోని నల్లమట్టి పూర్తిగా తొలగిపోయే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో గ్రామ ప్రజలు, రైతులకు అవసరమైన మట్టి అందుబాటులో లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులో జరుగుతున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేసి గ్రామ ప్రజల, రైతుల ప్రయోజనాలను కాపాడాలని జిల్లా కలెక్టర్, మైనింగ్ అధికారిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, వేములవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం, మాజీ ఉపసర్పంచ్ లు రేగుల రాజేశం, నల్ల సతీష్ రెడ్డి, మ్యాకల శ్రీనివాస్, గుడిసె అనిల్, శివ శ్రీనివాస్, మ్యాకల కరుణాకర్ తదితరులు ఉన్నారు.

# భీమన్న సేవలో చొప్పదండి ఎమ్మెల్యే



( **వేములవాడ, జూన్ 5 (జనంసాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి వారిని చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు (ఐఎన్‌సీ) మేడిపల్లి సత్యం తమ జన్మదిన సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న శ్రీ మేడిపల్లి సత్యం కి ఆలయ అర్చకులు, వేద పండితులు స్వస్తితో స్వాగతంతో ఆహ్వానం పలికారు.అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి, తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షకులు గౌరీభట్ల శ్రీనివాస్ శర్మ స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.జన్మదిన వేడుకల సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందిన మేడిపల్లి సత్యం ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

# వ్యవసాయం, ఆధునిక పద్ధతులపై స్టడీ టూర్



**వేములవాడ(జనంసాక్షి):** వ్యవసాయం ఆధునిక పద్ధతులు,సన్నవడ్ల సాగుపై రైతులు స్టడీ టూర్ కి వెళ్లారు. వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రం గదక్ నియోజకవర్గంలో ఉన్న మార్కెట్ యార్డును సందర్శించారు. 156 ఎకరాల విస్తీర్ణనీ గల మార్కెట్ యార్డును శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, రైతులు సందర్శించారు. సందర్శనలో భాగంగా మార్కెట్ యార్డ్ ను పరిశీలించి, అక్కడి రైతులతో, అధికారులతో మాట్లాడి సన్న వడ్లు సాగు, మార్కెటింగ్ విధానం, సన్న వడ్లతో రైతులకు వచ్చే లాభాలు వంటి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ప్రజా పాలనతో రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ముఖ్యంగా రైతులను సంపన్నులను చేయడంలో భాగంగా మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న సన్నవడ్ల సాగుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సన్నాలు పండించిన రైతులకు బోనస్ సైతం చెల్లిస్తున్నట్లు తెలిపారు.

# ఎన్ఎంఎంఎస్‌లో ప్రతిభ చూపిన గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు

**సుల్తానాబాద్,జూన్ 05(జనంసాక్షి) :** ఇటీవల వెలువడిన ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్ షిప్ ఫలితాల్లో గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరచారు. 8వ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ఎనగందుల శ్రీవిద్య పోతుగంటి సాయి వర్షిత, కుర్మా వెంకట్ ఋషి , ఇర్ఫాన్ లను తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా.గోల్డీ బల్బీర్ కౌర్ అభినందించారు.వీరికి సంవత్సరానికి 12 వేల రుపాయల చొప్పున 4 సంవత్సరాల వరకు 48,000,ల రూపాయలు స్కాలర్ షిప్ రూపంలో వస్తాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.




# మద్యం మత్తులో ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి ఆత్మహత్య



**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక జవహర్‌నగర్‌లోని నవోదయ కాలనీకి చెందిన మామిడి రవీందర్ (45) ఆత్మహత్య చేసుకున్నాడు.ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న రవీందర్ మద్యం మత్తులో ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపడి శుక్రవారం తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లిపోయాడు.అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం కమాన్ సమీపంలోని విద్యుత్ స్తంభానికి ఉరివేసుకున్న స్థితిలో కనిపించాడు.సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.మృతుడి కుమారుడు శ్రావణ్ కుమార్ ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ ఎస్ఐ బి.సురేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# బాల్యమిత్రుని కుటుంబానికి బరోసా

**సుల్తానాబాద్,జూన్ 05(జనంసాక్షి) :** సుల్తానాబాద్ లో ని గాంధీనగర్ నివాసి అయిన మధ్యతరగతి కుటుంబానికి చెంధిన బల్ల. అనిల్ గత కొన్ని రోజుల క్రితం మరణించడం జరిగింది.ఇది తెలుసుకున్న తనతో జిల్లా పరిషత్ హై స్కూల్ బాలుర సుల్తానాబాద్ (2007) పాఠశాలలో చదువుకున్న స్నేహితులు, 12000 రూపాయలను వారి కుటుంబానికి ఇచ్చి ,కుటుంబ పరిస్థితులను ఎమ్మెల్యే దృష్టి కి తిసుకెళ్లి ఇందిరమ్మ ఇల్లు వచ్చేందుకు మద్దతు గా ఉంటా మని బరోసా గా నిలిచారు.భవిష్యత్తు లో కూడా ఎలాంటి అవసరాలు ఉన్నా తమవంతు సహాయం ఎప్పుడు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ హై స్కూల్,బాలురు 2007 (10వ) బ్యాచ్ స్నేహితులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

## చిన్న బొంకూర్ సర్పంచ్ అబ్బోజు కవిత చారి



**సుల్తానాబాద్,జూన్ 05(జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని మండలంలోని చిన్న బొంకూర్ గ్రామ సర్పంచ్ బూజు కవిత చారి అన్నారు.శుక్రవారం,ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్న బొంకూర్ గ్రామపంచాయతీ పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్బోజు కవిత బ్రహ్మచారి ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో వివిధ ప్రాంతాల్లో మొక్కలను నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ అబ్బో కవిత చారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించి పెంచాలని గ్రామ ప్రజలకు సూచించారు.పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొని మొక్కలు నాటారు.



# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**సుల్తానాబాద్,జూన్ 05(జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులతో కలిసి జడ్జి గణేశ్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళి కి లభించిన విలువైన సంపద పర్యావరణం అని, దానిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ ఆవుల శివకృష్ణ, ఎజిపి దూడం ఆంజనేయులు, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, పడాల శ్రీరాములు, జోగుల రమేష్, పెగడ శ్యామ్ సుందర్, సామల రాజేంద్ర ప్రసాద్,గుడ్ల వెంకటేష్,మల్యాల కరుణాకర్,ఆకారపు రామకృష్ణ రెడ్డి,మాదూరి పృథ్వీ,గండి శ్రీనివాస్,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# బడి బాటతో సత్ఫలితాలు పొందుతున్న చిన్న బొంకూర్ ప్రభుత్వ పాఠశాల



**సుల్తానాబాద్, జూన్ 05(జనంసాక్షి) :** మండలంలోని చిన్న బొంకూర్ ఎంపీ యూపీఎస్ పాఠశాల బడిబాటలో సత్ఫలితాలు సాధిస్తున్నట్లు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కిషన్ తెలిపారు.ఎండను సైతం లెక్కచేయకుండా ఈ విద్యా సంవత్సరం బడిబాటలో భాగంగా,ప్రభుత్వ ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న బడిబాటను ఆదరిస్తూ అడ్మిషన్లను స్వీకరిస్తున్నారనీ తెలిపారు.చిన్నబొంకూర్, రెబ్బలుదేవ్ పల్లె, మియాపూర్ గ్రామస్తులు ప్రభుత్వ పాఠశాల పట్ల, ఉపాధ్యాయుల పనితీరు పట్ల ఎంతో నమ్మకం చూపిస్తూ,అడ్మిషన్స్ పొందడం ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెరిగిందన్నారు.ఉదయం ఉపాధి హామీ మహిళా కూలీల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.అడ్మిషన్ల పెంపుకు ప్రత్యేకంగా చొరవ చూపుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు కిషన్ ను గ్రామస్థులు అభినందించారు.ఈ బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం,అంగన్వాడీ టీచర్,చిన్నబొంకూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామస్తులు, పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి

## ఎంపీఓ సమ్మిరెడ్డి సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు



**రామగిరి (జనంసాక్షి) :** పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని రామగిరి ఎంపీఓ మూల.సమ్మిరెడ్డి, రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వన మహోత్సవం సందర్భంగా రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో "నాటుదాం ఒక చెట్టు - అమ్మ పేరు మీద" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఒక చిన్న మంచి పని కూడా పెద్ద మార్పుకు దారి తీస్తుందన్నారు.అనంతరం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఎస్.డబ్ల్యూ.ఎం రూల్స్ (2026) పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా బ్లూ, గ్రీన్, రెడ్, బ్లాక్ రంగుల నాలుగు రకాల డస్ట్ బిన్స్ వినియోగం, తడి- పొడి చెత్త వేర్వేరుగా నిర్వహణ, పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై వివరించబడింది. అలాగే " జలసంచయ్ జన్ భగీరథి" కార్యక్రమం కింద నీటి సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, వాటర్ కన్జర్వేషన్ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.అలాగే "స్వచ్ఛ గావ్ సురక్షిత్ జల్వాయు" క్యాంపెయిన్ కింద నీటి సంరక్షణకు ప్రతి గ్రామస్థుడు బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్, వార్డు సభ్యులు జక్కుల పద్మాచందన్, కలవేన రవి, ఖండే లక్ష్మి గట్టయ్య కండి సాహితీ పోశం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, బత్తుల.రాజమణి రమేష్, ఫీల్డ్ అస్సిటెంట్ సందేవెన జ్యోతి కుమార్, అంగన్వాడి టీచర్ తొగరు పాపమ్మ, ఆశా వర్కర్లు అంగూరి విజయలక్ష్మి, మేడ స్వరూప,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# లోక్ అదాలత్ సెటిల్మెంట్ సమావేశం నిర్వహణ



**రామగిరి (జనంసాక్షి) :** 2015 సంవత్సరము సింగరేణి రామగుండం-3 ఏరియాలోని ఓసీపీ-2 ఉపరితల గని విస్తరణ కోసం అక్కేపల్లి, లద్నాపూర్, రచ్చపల్లి గ్రామాలలో భూసేకరణ కోసం అవార్డు ఇవ్వడం జరిగింది. అట్టి అవార్డులో మెరుగైన పరిహారం రాలేదని రైతులు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్టు ఆదేశాల మేరకు మెరుగైన పరిహారం చెల్లింపు విషయమై శుక్రవారం స్థానిక సి ఎన్ సి ఓ ఏ క్లబ్ నందు లోక్ అదాలత్ ద్వారా సమస్య పరిష్కరించడం కోసం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అక్కేపల్లి, లద్నాపూర్, రచ్చపల్లి గ్రామాల నుండి సుమారు 200 మంది రైతులు, గ్రామ సర్పంచులు, 9 మంది న్యాయవాదులు హాజరై మెరుగైన పరిహారం చెల్లింపు పై చర్చించారు. ఇట్టి కార్యక్రమానికి కమిటీ చైర్మన్, ఎస్టేట్స్ విభాగం జనరల్ మేనేజర్ టీ. లక్ష్మీపతి గౌడ్ వ్యవహరించారు.వారు మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల ప్రకారం భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం సమస్య పరిష్కారం కోసం లోక్ అదాలత్ స్టీరింగ్ కమిటీ నిర్వహిస్తున్నామని, భూ నిర్వాసితులు సహృదయంతో ఆలోచించి సమస్యను పరిశీలించుకునే విధంగా చూడాలని కోరారు.కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఫైనాన్స్ విభాగం జనరల్ మేనేజర్ పి. శ్రీనివాసులు, ఎస్వో టుజియం యం.రామ్మోహన్, లా విభాగం డీజీఎం శిరీష రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె. రాజశేఖర్, ఫైనాన్స్ డీజీఎం సిజె సురేఖ, ఎస్టేట్స్ అధికారులు తేజావత్ హీర్యా, శ్రీనివాస్, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల పక్షపాతి పొలాస శకుంతల

## ఆమె మృతి తీరని లోటు

మల్లాపూర్, జూన్ 05(జనంసాక్షి) : మల్లాపూర్ మండల కేంద్రంలోని ఇటీవల మృతి చెందిన పొలాస శకుంతల కార్మికుల పక్షపాతి అని ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఎండి మౌలానా శుక్రవారం ఆమె మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్మిక కార్యాలయంలో నిర్వహించి మాట్లాడుతూ కార్మికుల గురించి గల్లి నుంచి ఢిల్లీ దాకా ఉద్యమాలు చేసిందని ఆమె అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఎండి ఆలీ, కుటుంబ సభ్యులు పొలాస చంద్రయ్య ,పొలాస రాజశేఖర్, పొలాస రాజేశ్వర్, బీడీ టేకిదారులు కిష్టయ్య, రాజేష్ ,సతీష్ ,శంకర్ ,రమేష్, శ్రీనివాస్ ,మనోజ్, వివేక్, మహేష్ మరియు చైకర్స్ ప్యాకర్లు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన కార్మికురాలికి వేతనం చెల్లించాలని

# జీఎం కార్యాలయం ఎదుట నిరసన



**రామగిరి (జనంసాక్షి):** ఆర్జీ-3 పరిధిలో పనిచేస్తున్న తోటమాలి కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం జీఎం కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ, మే 27న విధుల్లో ఉండగా ఎస్. లక్ష్మి అనే తోటమాలి కార్మికురాలు ప్రమాదవశాత్తు పడిపోవడంతో గాయపడి ప్రస్తుతం విధులకు హాజరు కాలేకపోతున్నారని తెలిపారు.ఆమెకు అనారోగ్య కారణంగా విధులకు రాలేని కాలానికి ఉచిత వేతనం చెల్లించాలని కాంట్రాక్టర్ మరియు యాజమాన్యాన్ని పలుమార్లు కోరినప్పటికీ వారు నిరాకరించారని ఆరోపించారు. దీనికి నిరసనగా కార్మికులంతా ఐక్యంగా జీఎం కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు.సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.నిరసన నేపథ్యంలో స్పందించిన సింగరేణి యాజమాన్యం, ఎస్వోటు జీఎం కార్మికురాలు ఎస్. లక్ష్మికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు తమ ఆందోళనను విరమించి తిరిగి విధులకు హాజరయ్యారు.



# ఇందుర్తి కరీంనగర్ డెయిరీ అధ్యక్షులుగా చింతపూల సాయన్న ఎన్నిక

**చిగురుమామిడి జూన్ 05(జనంసాక్షి):**పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ డెయిరీ నిరంతరం పనిచేస్తుందని హుస్నాబాద్ మేనేజర్ చింతపుల నాగయ్య తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి కరీంనగర్ డెయిరీ సర్వసభ్య సమావేశం శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహించారు.అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో డైరెక్టర్లుగా కాంతాల శ్రీనివాస్ రెడ్డి,వేల్పుల సుగుణాలు గెలుపొందారు.పాలకేంద్రం అధ్యక్షుడిగా చింతపుల సాయన్న 11వసారి ఎన్నికై 13సంవత్సరాలుగా పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారు.అనంతరం హుస్నాబాద్ ఎంసిసి మేనేజర్ చింతపుల నాగయ్య మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమను పెంపొందించుకును ఆర్థిక అభివృద్ధి సాధించాలని పిలుపునిచ్చారు.పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు.కరీంనగర్ డెయిరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్ రావు అనునిత్యం పాడి రైతుల సంక్షేమ కోసం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.పాలకవర్గ సభ్యులంతా సమిష్టికృషితో డేయిరీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను, అధ్యక్షుడిని శాలువలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ అప్పల మల్లయ్య, డైరెక్టర్లు చింతపుల కిరణ్ కుమార్,చెల్పూరి సదానందం,పొతరవేణి మహేష్,వీర్ల సుగుణ,తీగల దశరథం,చింతపుల సాయిలు,చింతపూల లక్ష్మయ్య,పాలకేంద్రం సిబ్బంది,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 05 (జనంసాక్షి) :** ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా సమయమంత్రి చంద్రశేఖర్ శర్మ సంపాదకత్వంలో వెలువడిన పర్యావరణ ప్రత్యేక సంచికను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో తిరుమల, ఏవో వరప్రసాద్, తెలుగు ప్రభ స్టాఫ్ రిపోర్టర్ సాయిబాబా, ఐలేని రాజు రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ కేతు రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.ద

# అడ్వకేట్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ప్రారంభించిన కరీంనగర్ జిల్లా జడ్జి



**కరీంనగర్ లీగల్, జూన్ 05 (జనంసాక్షి)** : కరీంనగర్ జిల్లా కోర్ట్ ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ చంద్రపాటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా జడ్జి శివ కుమార్, కరీంనగర్ అడ్వకేట్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ ని శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ సొసైటీ ఏర్పాటు చేయడం పట్ల న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జడ్జి శివ కుమార్ కోర్ట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ చంద్రపాటి కిరణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్స్ బండ శివకుమార్, బొడ్ల గీతారాణి, కార్యవర్గ సభ్యులు సుంకె దేవకిషన్, బెజ్జంకి శ్రీకాంత్, ఉపాధ్యాయుల కరుణశ్రీ, న్యాయవాదులు తిప్పర్తి శ్రీనివాస్, భారతం శేఖర్, గంట సతీష్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



## కల్వచర్లలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన

**రామగిరి (జనంసాక్షి) :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా "స్వచ్ఛ్ గన్ సురక్షిత్ జలవాయు" కార్యక్రమానికి సంబంధించిన నివేదికను గ్రామసభలో వివరించారు.గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచేందుకు తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త మరియు ప్రత్యేక చెత్తను వేర్వేరుగా సేకరించి నిర్వహించాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించారు. చెత్త నిర్వహణపై అవగాహన పెంపొందించడం ద్వారా పరిశుభ్రమైన గ్రామ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి సర్పంచ్ మొక్కలు నాటారు. ప్రతి వ్యక్తి సంవత్సరానికి కనీసం రెండు చెట్లు నాటాలని ఆమె పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణతో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, రైతుల ఆర్థికాభివృద్ధికి సహకరించే చర్యల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పీడీ/డీఆర్డీఏ సత్యనారాయణ, డీఆర్డీఏ గట్టయ్య, ఎంపీడీవో శైలజ రాణి, ఏపీఎం పద్మ, ఐకేపీ సీసీ శ్రీధర్, ఎంఎల్హెచ్‌పీ దేవేందర్, ఈసీ ఇన్‌చార్జ్ ఏపీఎం మౌనిక, టీఏ ఈజీఎస్ అఖిల, వార్డు సభ్యులు మల్యాల పద్మ, కోయ్యడ పద్మ, బండ సంపత్, రేండ్ల కుమారస్వామి, కార్యదర్శి శ్రీధర్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ఎమ్ఎమ్ఎస్ ఫలితాల్లో హన్మాజీపేట జెడ్పీహెచ్ఎస్ హవా

**వేములవాడ రూరల్, జూన్ 5(జనంసాక్షి) :** ఎన్ఎమ్ఎమ్ఎస్ ఫలితాల్లో హన్మాజీపేట 'పిఎంశ్రీ' జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన గజవాడ నైమిష, గజవాడ ధరణి, బుర్ర తపస్వి, సుద్దాల శ్రీవల్లి, ఆకుల భవ్యశ్రీ ఈ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్ రావు తెలిపారు. వీరికి నాలుగు సంవత్సరాల పాటు ఏటా రూ. 12,000 చొప్పున ఆర్థిక సహాయం అందుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 41 మంది ఎంపికవగా, ఒకే పాఠశాల నుంచి అత్యధికంగా ఐదుగురు సెలెక్ట్ కావడం విశేషం. విద్యార్థుల ప్రణాళికాబద్ధమైన కృషి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశమే ఈ విజయానికి కారణమని హెచ్ఎం పేర్కొన్నారు. విజేతలను అభినందించిన గ్రామ సర్పంచ్ జంకె మధు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని కోరారు. విద్యార్థుల విజయం పట్ల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పాలకవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన జగిత్యాల విద్యార్థులు



**జగిత్యాల జిల్లా, జూన్ 05 (జనంసాక్షి) :** జగిత్యాల జిల్లా కు చెందిన నలుగురు విద్యార్థులు కరాటే లో సత్తాచాటి బ్లాక్ బెల్ట్ సాధించారు. కరీంనగర్ లోని వివేకానంద రెసిడెన్సియల్ స్కూల్ లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ పోటీల్లో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రధాన శిక్షకుడు మర్రిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన ఎస్.చక్రి ,కె. సాయి చరణ్, బి. సౌమిత్ రాజ్, కె. చైతన్య విశేష ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్ట్ కైవసం చేసుకున్నారు. ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తెలంగాణ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ ఽ చీఫ్ ఎగ్జామినర్ కే వసంత్ కుమార్ బ్లాక్ బెల్ట్ టెస్ట్ నిర్వహించి విద్యార్థులకు బెల్ట్ మరియు సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. బ్లాక్ బెల్ట్ సాధించిన జగిత్యాల విద్యార్థులను కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌస్ అలం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని ముఖ్యంగా యువత వ్యసనాలకు అలవాటు కాకుండా క్రీడల వైపు దృష్టి సారించాలని అమ్మాయిలు ఆత్మ రక్షణ విద్య కరాటే తప్పనిసరిగా నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ మరిపెల్లి లింగయ్య, ఎంఏ మన్నన్, అనంతుల కాంతారావు, నరేష్,రాజశేఖర్,సంతోష్,రాము పాల్గొన్నారు.

## 'అమ్మ పేరుతో ఒక మొక్క'ను నాటే గొప్ప మహత్తర శ్రీకారం

**ప్రధాని మోదీ దూరదృష్టి వల్లే దేశం ఆర్థికంగా స్థిరంగా ముందడుగు**
**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**

**కరీంనగర్ అర్బన్, జూన్ 05 (జనంసాక్షి) :** పర్యావరణాన్ని రక్షించడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాని మోదీ "మాకే నామ్ పర్ ఏక్ పేడ్ "(అమ్మ పేరుతో ఒక చెట్టు,) అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం, అమ్మ గౌరవార్థం, జ్ఞాపకార్థం ఒక చెట్టును పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఆలోచనను ప్రజల్లో మోది రేకెత్తించారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. ప్రధాని మోదీ 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రధాని మోదీ పిలుపుమేరకు మాకే నామ్ పర్ ఏక్ పేడ్ (అమ్మ పేరుతో ఒక మొక్క ) నాటే కార్యక్రమం శుక్రవారం రోజున అలుగునూర్ పరిధిలోగల 133,134 పోలింగ్ బూత్ లో చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో బిజెపి శ్రేణులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ... పర్యావరణాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పర్యావరణ పరిరక్షణ కోసం అనేక చర్యలు చేపట్టిందని, ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఒక మొక్కను నాటే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అమ్మ పేరుతో ఓ మొక్కను నాటే కార్యక్రమం విజయవంతంగా



కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా ప్రపంచంలోని అనేక దేశాలు విపరీతమైన సమస్యలతో కోట్టుమిట్టాడుతున్నాయనితెలిపారు. ప్రధానంగా ప్రపంచంలోని పలు దేశాలు యుద్ధాలు, ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణంతో కొట్టుమిట్టాడుతుంటే, మోదీ ప్రభుత్వ దూరదృష్టి వల్లే భారతదేశం ఆర్థికంగా స్థిరంగా ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ

**హాజరైన రాష్ట్ర ఆబ్జాల్ ధరణి రాణి..**
**మండల ఇంచార్జ్, కూర సురేష్ పటేల్**

**గంభీరావుపేట జూన్05 ( జనం సాక్షి)** : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల



జిల్లా గంభీరావుపేట టిఆర్ఎస్ మండల ఇంచార్జ్ కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర అబ్జ అబ్జర్వ్ డ్ ధరణి రాణి. జిల్లా ఇన్చార్జిలు వరద సతీష్. సుధాకర్ సుమలత శర్మ. మజీద్. సంపత్ పాల్గొని మండలంలో మహనీయుల అంబేద్కర్ గాంధీ. విగ్రహాలకు తెలంగాణ తల్లి పూలమాలలు వేసి అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి మండల ఇన్చార్జి కూర సురేష్ పటేల్ తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన ( టిఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండా పండుగ వైభవంగా కొనసాగుతోంది. మే 20 నుంచి జూన్ 20 వరకు నెల రోజుల పాటు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించుకుంటూ తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటైందని అన్నారు. పలు రాజకీయ, సామాజిక అంశాలపై ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు ప్రకటించాలని కోరారు. అలా జరగకపోతే తెలంగాణ ఉద్యమం తరహాలో ప్రభుత్వంపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అమరుల స్థూపం ఆవిష్కరణపై హెచ్చరిక తెలంగాణ అమరుల స్థూపం 20 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ అధికారికంగా ఆవిష్కరించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు మజీద్. వరద సతీష్. సంపత్. భూస వేణు. సుధాకర్ సుమలత శర్మ . మండల నాయకురాలు శివమాల. ఎర్ర నరసయ్య. పాపారావు. పల్లె బాలయ్య. వివిధ మండలాల టిఆర్ఎస్ నాయకులు నాయకురాలు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## వీణవంక జాతీయ మెరిట్ నేషనల్ స్కాలర్షిప్ ఎంపికైన ఎల్బాక పాఠశాల విద్యార్థులు

**వీణవంక జూన్ 5 (జనంసాక్షి)**

వీణవంక మండలంలోని ఎల్బాక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల చెందిన విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ఎంపికైన ఐదుగురు విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరానికి నిర్వహించిన జాతీయ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎలబాక విద్యార్థులు ఎంపిక అయ్యారు. మా పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు అర్హత సాధించడం ఉపాధ్యాయుల,విద్యార్థుల కఠోర పరిశ్రమకి నిదర్శనమని,ఎల్బాక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వట్టిపల్లి పావని అన్నారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్లగొని సరోజన రాజారాం గౌడ్,మండల విద్యాధికారి శోభారాణి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్,ఉపసర్పంచ్ కోట శ్రీనివాసరెడ్డి,వార్డ్ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొని ఎంపికైన ఐదుగురు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుయచేశారు.అంతేకాకుండా 8వ తరగతి పరీక్ష రాసిన ఈ విద్యార్థులకు ప్రతి సంవత్సరం మీ12 వేల రూపాయలు చొప్పున ఐదు సంవత్సరాలు ఇంటర్మీడియట్ పూర్తి అయ్యేవరకు భారత కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్షిప్ ని విద్యార్థులకు అందజేస్తుందని వారన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సర్వేయర్ కుమారస్వామి




**సైదాపూర్ జూన్ 5 (జనం సాక్షి) :** పదివేల రూపాయలు లంచం తీసుకున్న మండల సర్వేయర్ ఏ,కుమారస్వామి, అతనితో పాటు ఇద్దరు ప్రైవేట్ సర్వేర్లు తీగల రాజేష్,వంగ వినీత్ రెడ్డి, విడతలవారీగా బాధితుడు నుండి 25 వేలు లంచం తీసుకుంటుండగా శుక్రవారం ఏసీబీ అధి కారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం అమ్మన్‌గుర్తి గ్రామానికి చెందిన బాధితుడు చింపు మహేందర్ తన భూమికి సంబం ధించిన సర్వే చేయాలని సంప్రదించగా గత మే నెల నుంచి రెండు విడతలుగా మండల సర్వేయర్లు లంచం తీసుకున్నారని, మూడో విడుతగా శుక్రవారం కుమారస్వామి అసిస్టెంట్ తీగల రాజేష్ ద్వారా పది వేలు లంచం తీసుకుంటుండగా పట్టుపడ్డారు బాధితుడి ఫిర్యాదు మేరకు ముగ్గురిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకు న్నామని, అధికారులు తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి కరీంనగర్ ఏసీబీ కోర్టు ఎదుట హాజరు పరిచా మని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్, తెలిపారు

# భూ నిర్వాసితుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటాం

- చట్ట ప్రకారం పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహకారాలందించాలి
- 2027 గోదావరి పుష్కరాలకు సకల సౌకర్యాలు కల్పిస్తాం
- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి, జూన్ 05 (జనంసాక్షి) :** ధర్మపురిలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్ర అభివృద్ధి, పుష్కర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, సంబంధిత అధికారులు, భూనిర్వాసితులతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భూ నిర్వాసితుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని ఎవ్వరిని ఇబ్బంది పెట్టకుండా శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర అభివృద్ధికి ముందుకు సాగుతామని తెలిపారు. 2017 -18 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలు ఎవ్వరిని ఇబ్బందులకు గురి చేయమని మంత్రి అన్నారు. ఇప్పటికే పలుమార్లు భూ నిర్వాసితులతో నెలలుగా చర్చలు జరిపామని శనివారం మరో దఫా చర్చలు నిర్వహిస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురి క్షేత్ర అభివృద్ధి కోరకు స్థానికులంతా సహకరించాలని ఎవరు క్షేత్ర అభివృద్ధిలో రాజకీయాలు చేయద్దని ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయలే కానీ అభివృద్ధి విషయంలో ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. దేశం నలుమూలల నుండి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు సేకరిస్తున్న భూములు, ఇల్లు కోల్పోతున్న వారు పెద్ద మనసుతో



సహకరించాలని మంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**2027 గోదావరి పుష్కరాలకు రూ.117కోట్లు**

2027 జూన్ లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు మొదటి విడతగా ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, కోటి లింగాలకు రూ. 117 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేటాయించారని తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా బైపాస్ రోడ్లు, పార్కింగ్ స్థలాలు, పుష్కర ఘాట్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మరిన్ని సౌకర్యాల కోసం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తున్నామని త్వరలోనే నిధులు సాధించి పుష్కరాలకు ముందే పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు భూనిర్వాసితుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి పనులు చెప్పడతామని అన్నారు. 2017 - 2018 భూ సేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు ప్రభుత్వం అందించే పరిహారం పారదర్శకంగా అందిస్తామని అన్నారు. అదేవిధంగా 2027 గోదావరి పుష్కరాలకు రానున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వాటి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం 117 కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, దేవాదాయ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఇరిగేషన్ శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్ షిప్ సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




**భిక్కనూరు జూన్ 05 (జనంసాక్షి):** భిక్కనూరు మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని పి.స్వాతి. విజ్ఞాన్ ప్రతిష్టాత్మకమైన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్(చీవీమీ) సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు, ఈస్కాలర్షిప్ కు ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం నుండి ప్రోత్సాహంగా ఆర్థిక సహాయం అందనుంది,ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారి ఆర్. రాజగంగారెడ్డి మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి స్కాలర్షిప్ సాధించడం విద్యార్థుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు, స్వాతి, విజ్ఞాన్, సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అన్నారు, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాల సాధించాలని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు, ఈ సందర్భంగా సహావిద్యార్థులు అభినందించారు.

# కరీంనగర్‌లో ఘనంగా ఐడీఎస్ఎంటీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం



**కరీంనగర్ బ్యూరో, జూన్ 5 (జనంసాక్షి) :**

నగర ప్రజలకు మరిన్ని ఆధునిక వసతులు కల్పించడంలో భాగంగా కరీంనగర్ నగరంలో నూతనంగా అధునీకరించిన ఐడీఎస్ఎంటీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. కరీంనగర్ నగరపాలక సంస్థకు చెందిన కాంప్లెక్స్ భవనాన్ని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ సుడా కు చెందిన 79 లక్షల నిధులతో 48 షాపులుగా అధునీకరించిన ఐడీఎస్ఎంటీ షాపింగ్ కాంప్లెక్స్ ను శు క్రవారం రోజు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులు వడ్లూరు లక్ష్మణ్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, స్థానిక శాసనసభ్యులు గంగుల కమలాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ నరెంధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ అశ్వనీ తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ప్రారంభం చేశారు. అనంతరం సుడాకు చెందిన 1.28 కోట్ల రూపాయల నిధులతో నైట్ ఫుడ్ కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం కు శంఖు స్థాపన చేశారు. నైట్ ఫుడ్ కోర్ట్ కాంప్లెక్స్ స్టాల్స్ నిర్మాణంతో పాటు పార్కింగ్ స్థలం, బెంచెస్ ఏర్పాటు, పిల్లల ఆట పరికరాలు, వాటర్ ఫౌంటెన్ లాంటి వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేషం, మున్నూరు కాపు కార్పోరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, ఆర్టీఎ మెంబర్ పడాల రాహుల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య, స్థానిక కార్పోరేటర్ వంగల పవన్, (మాజీ మేయర్) కార్పోరేటర్ రవీంధర్ సింగ్, కార్పోరేటర్లు వైద్యుల అంజన్ కుమార్, వరాల నర్సింగం చాడగొండ కవిత బుచ్చిరెడ్డి, సరిల్ల రాజకుమారి ప్రసాద్, అలీ, మల్లేషం, నగరపాలక సంస్థ, సుడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, యువత అభివృద్ధి సామాజిక సామరస్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 05 (జనంసాక్షి) :** ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించిన తెలంగాణ రాష్ట్రంలోని నూతన ముస్లిం సర్పంచులు, కౌన్సిలర్లు కార్పొరేటర్లందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తెలిపారు. మీ ఎన్నిక ఒక గొప్ప విజయమే కాకుండా, ప్రత్యేకరజాస్వామ్యంలో ముస్లింల భాగస్వామ్యానికి ప్రతీకగా నిలిచిందని ఇకపై మీరు మీ గ్రామం, వార్డు, డివిజన్ లేదా మున్సిపాలిటీలోని ప్రతి వర్గ ప్రజలకు గౌరవం, నిబద్ధత బాధ్యతతో సేవలందించాల్సిన బాధ్యతను స్వీకరించారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 544 మంది ముస్లిం ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యారు. వీరిలో 387 మంది పట్టణ స్థానిక సంస్థల నుండి, 157 మంది సర్పంచులుగా ఎన్నికయ్యారు. వీరిలో 256 మంది బీసీ రిజర్వేషన్ స్థానాల ద్వారా, 288 మంది సాధారణ (యూఆర్/ఓపెన్) స్థానాల ద్వారా విజయం సాధించారు. అంటే దాదాపు 47 శాతం మంది ముస్లిం ప్రజాప్రతినిధులు బీసీ రిజర్వేషన్ స్థానాల ద్వారా ఎన్నికయ్యారు. ఈ అవకాశం దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాల ఫలితమన్నారు. పేద ముస్లింలకు బీసీ–ఈ కేటగిరీ కింద ఉద్యోగాలు, విద్యలో 4 శాతం రిజర్వేషన్ అమలు చేసిన అనంతరం, అదే సాధికారతను రాజకీయ రంగానికి విస్తరించి, అర్హులైన ముస్లింలకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ స్థానాల నుండి పోటీ చేసే అవకాశాన్ని కల్పించిందని తెలిపారు.

# భిక్కనూరు ముదిరాజ్ విద్యార్థులకు ఘన సన్మానం



**భిక్కనూరు జూన్ 05 (జనం సాక్షి ):** భిక్కనూరు మండల కేంద్రంలో గల విద్యార్థిని విద్యార్థులు పదవ తరగతి,ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలో అత్యుత్తమప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించిన ముదిరాజ్ విద్యార్థిని విద్యార్థులను భిక్కనూరు ముదిరాజ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు శుక్రవారం అభినందించి. అనంతరం శ్రీవనదుర్గ పెద్దమ్మ ఆలయ ఆవరణలో ముదిరాజ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బత్తుల స్వాతి, బండి రుత్విక్,నంద శ్రీనిధి, బత్తుల రవళిలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ చదువులో ముదిరాజ్ విద్యార్థులు రాణించి భవిష్యత్తులో మరిన్ని మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పున్నలక్ష్మీనారాయణ,ఉప్పరి యాదగిరి,ఉప్పరి శ్రీనివాస్, అధ్యక్షుడు గంగల స్వామి, ఉప్పరి బాల శ్రీకాంత్,ఉప్పరి వేణు కుమార్,నందలింగం, నీలశ్రీనివాస్,గంగల నర్సింలు, ఎడిటర్లు పాల్గొన్నారు.